మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD | తెలుగు దిన పత్రిక | RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | శుక్రవారం | 08-08-2025 | సంపుటి : 14 | సంచిక :63 | పేజీలు :8 | వెల : 3 రూ |
| --- | --- | --- | --- | --- | --- | --- |
| RangaReddy | Friday | 08-08-2025 | Volume :14 | Issue:63 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలుకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066


## రిజర్వేషన్ల పేరుతో మోసం చేస్తున్న కాంగ్రెస్



ఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఘాటుగా స్పందించారు. తప్పుడు వాగ్ధానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని కిషన్ రెడ్డి ఆరోపించారు. అప్పుల కోసం రేవంత్ సర్కార్ అర్రులు చాస్తోందంటూ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిస్సాహాయతను కేంద్రంపై రుద్దే ప్రయత్నం చేస్తోందని కిషన్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ హామీలకు రేవంత్ మాత్రమే బాధ్యులు కాదు.. రాహుల్, సోనియా కూడా బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. ఏ ఒక్క డిక్లరేషన్‌ను అమలుచేయడం లేదని కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. మైనార్టీ, యూత్, రైతు, బీసీ డిక్లరేషన్‌లో పేరుతో ఆయా వర్గాలను మోసం చేశారని విమర్శించారు. ఈ డిక్లరేషన్‌లన్నీ ఏమైపోయాయని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. బీసీ డిక్లరేషన్ కోసం లక్ష కోట్లు ఖర్చు చేస్తామని అన్నారు, ఏమైందని.. హామీలు అమలుచేయకుండా ఢిల్లీ బాట పట్టి స్థాయికి మించి మాట్లాడుతున్నారంటూ పేర్కొన్నారు.

42% బీసీ రిజర్వేషన్ల అమలులో చట్టబద్ధతలను సీఎం రేవంత్ రెడ్డి పరిగణనలోకి తీసుకోలేదని.. తెలంగాణ సీఎం రాజకీయంగా, పరిపాలనాపరంగా, ఆర్థికంగా విఫలమయ్యారని కిషన్ రెడ్డి ఆరోపించారు. గతంలో ముస్లింలకు 4% రిజర్వేషన్లు కల్పించినప్పుడు హైకోర్టు మత ఆధారిత రిజర్వేషన్లను కొట్టివేసిందంటూ కిషన్ రెడ్డి గుర్తుచేశారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ 10% ముస్లిం రిజర్వేషన్లను జోడించడం ద్వారా స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను కేసీఆర్ కాలానికి ముందు 34% నుండి 32%కి తగ్గించిందన్నారు.

ఢిల్లీ ప్రదక్షిణ తప్పా.. 18 నెలల్లో రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు ఏం చేశారో చెప్పాలంటూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. అద్దాల మేడలో కూర్చొని రాహుల్, రేవంత్ ఇతరులపై విమర్శలు చేస్తున్నారని కేంద్ర మంత్రి మండిపడ్డారు. సామాజిక సాధికారిత కల్పించే విషయంలో రేవంత్‌కు చిత్తశుద్ధి లేదన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న మూడు రాష్ట్రాల్లో మళ్లీ ఎన్నికలు వస్తే, ఏ రాష్ట్రంలో అయినా కాంగ్రెస్ మళ్లీ గెలుస్తుందా? అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ జీరో పార్టీగా మారిపోయిందన్నారు. తెలంగాణ ప్రజలు పొరపాటు చేశామని పశ్చాత్తాప పడుతున్నారని.. ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిగిన మీటింగ్.. సోనియా ఫ్యామిలీని పొగడటానికి, ప్రధాని మోదీని విమర్శించడానికి తప్పా ఎవరికి ఒరిగింది ఏమీ లేదన్నారు.

అవినీతిలో కాంగ్రెస్-బీఆర్ఎస్‌తో పోటీ పడుతుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. బీఆర్ఎస్ హోల్‌సేల్ అవినీతికి పాల్పడితే.. కాంగ్రెస్ రిటేల్‌గా అవినీతికి పాల్పడుతోందని ఆరోపించారు. గతంలో ముస్లింలకు రిజర్వేషన్లు ఇచ్చేందుకు కేసీఆర్ ప్రయత్నించారు.. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్ల పేరుతో ఎవరిని మోసం చేయాలనుకుంటున్నారో చెప్పాలన్నారు. మతపరమైన రిజర్వేషన్లు పెట్టి.. మత కల్లోలాలు తీసుకు రావాలనుకుంటున్నారా? అని ప్రశ్నించారు. ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చి దేశానికి రోల్ మోడల్‌గా నిలవాలనుకుంటున్నారా? అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నిలదీశారు.

## హైదరాబాద్‌లో భారీ వర్షాలు..



హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం అలర్ట్ అయ్యింది. వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు సీఎం రేవంత్ కీలక ఆదేశాలు జారీ చేశారు. రానున్న రెండు రోజులు వర్షాలు ఉంటాయనే సమాచారం ఉన్నందున కలెక్టర్లు జిల్లాల్లోని అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎం ఆదేశించారు. హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో అర్ధరాత్రి వరకు భారీ వర్ష సూచన ఉన్నందున అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి అదేశించారు. జీహెచ్ఎంసీతో పాటు పోలీస్, ట్రాఫిక్, హైడ్రా విభాగాల అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సూచించారు. భారీగా నీరు చేరే లోతట్టు ప్రాంతాల్లో తగిన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సీఎం అన్నారు. హైదరాబాద్ నగరంలో వర్షాలు భారీ కురుస్తున్నందున ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని.. తమ ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా, విద్యుత్ అంతరాయం లేకుండా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వర్షాలు, వరదలతో ఎటువంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కొనేందుకు, ఎలాంటి సహాయమైనా అందించేందుకు అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. మరోవైపు జిల్లాల్లో, గ్రామాల్లో వర్షాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఆయా జిల్లా కలెక్టర్లు సూచించారు. రైతులు ఎవరూ చెట్ల కింద ఉండవద్దని తెలిపారు. భారీ వర్షాలకు పలు ప్రాంతాల్లో విద్యుత్ స్థంభాలు కూలి చెట్లపై పడే అవకాశం ఉందని.. రైతులు చూడకుండా వెళ్తే ప్రమాదాల బారీన పడే అవకాశం ఉందన్నారు. రైతులు పొలాల నుంచి ఇంటికి వచ్చేప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎక్కడైనా స్థంభాలు విరిగిపడి ఉంటే స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## నరాలను పోగులుగా చేసిన నేతన్నల నైపుణ్యానికి సెల్యూట్: కేటీఆర్



హైదరాబాద్, ఆగస్టు 7 చేనేత కళాకారులందరికీ జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు శుభాకాంక్షలు తెలిపారు. మగ్గాలతో అద్భుతాలు సృష్టించే సత్తా మన నేతన్నల సొంతమని ఉద్ఘాటించారు. అగ్గిపెట్టెలో కూడా పట్టే చీరలు నేసే నైపుణ్యం నా తెలంగాణ నేత కార్మికుల ప్రత్యేకత అని అభివర్ణించారు. తరతరాలుగా వస్తున్న వృత్తిని నమ్ముకొని చేనేత ప్రపంచంలో వారికంటూ ఒక సుస్థిర స్థానాన్ని ఏర్పరుచుకున్న నా చేనేత అక్కాచెల్లెళ్లకు, అన్నదమ్ముళ్లకు వందనమని ప్రశంసలు కురిపించారు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్ (%శ%) వేదికగా మాజీ మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. సమైక్య పాలనలో సాలెల మగ్గం సడుగులిరిగిందని... బీఆర్ఎస్ హయాంలో నేతన్నలకు పునర్: వైభవం వచ్చిందని మాజీ మంత్రి కేటీఆర్ గుర్తుచేశారు. పనులు లేక, పొట్ట చేతపట్టుకొని సూరత్, భీవండిలకు వలస వెళ్లిన చేనేత కార్మికులను, వినూత్న పథకాలు ప్రవేశపెట్టి తిరిగి తెలంగాణకు రప్పించి, ఉపాధి కల్పించిన ఘనత కేసీఆర్‌దని ఉద్ఘాటించారు. చేనేత మిత్ర, నేతన్నకు చేయూత, నేతన్న బీమా, బతుకమ్మ చీరలు, రుణమాఫీ, పెన్షన్లు వంటి ఎన్నో పథకాలతో నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపిన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిదని నొక్కిచెప్పారు. నరాలను పోగులుగా, తమ రక్తాన్ని రంగులుగా, గుండెలను కండెలుగా మార్చి, చెమట చుక్కలను చీరలుగా మలిచి, మనిషికి నాగరికతను అద్దిన చేనేత కార్మికులందరికీ మాజీ మంత్రి కేటీఆర్ జాతీయ చేనేత దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## మరోసారి దుమారం రేపుతోన్న మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు..

తెలంగాణ మంత్రి కొండా సురేఖ వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయారు. ఇప్పటివరకు జిల్లా, రాష్ట్ర స్థాయిలో వివాదాలను రాజేసిన కొండా సురేఖ ఇప్పుడు దేశంపై పడ్డారు. ఏకంగా దేశ ప్రథమ పౌరురాలు, రాష్ట్రపతి ద్రౌపది ముర్మూపై సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్ల పెంపుకు ఆమోదం తెలపాలని కోరుతూ తెలంగాణ కాంగ్రెస్ ఢిల్లీలో నిర్వహించిన ధర్నాలో ప్రధాని మోదీ, బీజేపీని టార్గెట్ చేశారు కొండా సురేఖ. నూతన పార్లమెంట్ భవన ప్రారంభోత్సవానికి అత్యున్నత పదవిలో ఉన్న రాష్ట్రపతిని బీజేపీ ప్రభుత్వం ఆహ్వానించలేదని%8%% ఆమె వితంతువు కాబట్టే మోదీ పిలవలేదని కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి కూడా



రాష్ట్రపతి ద్రౌపది ముర్మును పిలవలేదని%8%% ఆమె గిరిజన మహిళ కాబట్టే ఇక్కడికి కూడా మోదీ సర్కార్ రానివ్వలేదన్నారు కొండా సురేఖ.రాష్ట్రపతిని ఉద్దేశించి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రపతికి కొండా సురేఖ క్షమాపణలు చెప్పాలని బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ డిమాండ్ చేశారు. కొండ సురేఖకు రాజకీయ పరిజ్ఞానం లేక

2లో

## నేడు సిట్ ముందుకు బండి సంజయ్.. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ



హైదరాబాద్: రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటికే పలువురు నేతలను విచారించిన సిట్ వారి నుంచి వాంగ్మూలాలను సేకరించిన విషయం తెలిసిందే.. అయితే తాజాగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను సిట్ విచారించనుంది.కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను రేపు సిట్ అధికారులు విచారించనున్నారు. అనంతరం ఆయన వాంగ్మూలాన్ని సిట్ రికార్డు చేయనుంది. ఈ నేపథ్యంలో ఫోన్ ట్యాపింగ్ విచారణపై ఇవాళ(గురువారం) కేంద్ర హోం శాఖ అధికారులు ఆయనతో భేటీ అయ్యారు. కేంద్ర హోం శాఖ అధికారులు ఫోన్ ట్యాపింగ్ విచారణపై ఆయనతో చర్చిస్తున్నట్లు

2లో

## నోటిపికేషన్ విడుదల.. ఎన్డీయే కీలక నిర్ణయం



న్యూఢిల్లీ, ఆగస్ట్ 07: ఉప రాష్ట్రపతి ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం గురువారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆ కొన్ని గంటలకే ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక చేసే నిర్ణయాన్ని ప్రధాని నరేంద్ర మోదీతోపాటు, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ జడ్డాకు దాఖలు పరుస్తున్నట్లు ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు ప్రకటించాయి. గురువారం న్యూఢిల్లీలో పార్లమెంట్ చాంబర్‌లోని జేపీ నడ్డా కార్యాలయంలో ఎన్డీయే భాగస్వామ్య పక్షాలకు చెందిన కీలక నేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఉప రాష్ట్రపతి అభ్యర్థి ఎంపికపై వారంతా చర్చించారు. అనంతరం అభ్యర్థి ఎంపిక బాధ్యతను ప్రధాని మోదీతోపాటు పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు అప్పగిస్తూ.. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఆ తీర్మానానికి ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు ఆమోదించాయి. అలాగే భారత ఉప రాష్ట్రపతి ఎన్నిక సెప్టెంబర్ 9వ తేదీన జరగనుంది. ఈ నేపథ్యంలో ఆ ముందు రోజు అంటే.. సెప్టెంబర్ 8వ తేదీన ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు సమావేశం కావాలని ఈ భేటీలో నిర్ణయించారు.ఈ సమావేశానికి కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, జేపీ నడ్డాతోపాటు ఎన్డీయే భాగస్వామ్య పక్షాలకు చెందిన కీలక నేతలు జేడీ (యూ) నుంచి లలాన్ సింగ్, శివసేన నుంచి శ్రీకాంత్ షిండే. టీడీపీ నుంచి లావు శ్రీకృష్ణదేవరాయులు, ఎల్‌జేపీ నుంచి కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ తదితరులు హాజరయ్యారు. ఈ సమావేశానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షత వహించారు.

మరోవైపు ఉప రాష్ట్రపతి పదవికి ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. సెప్టెంబర్ 9వ తేదీన ఈ ఎన్నిక నిర్వహించనున్నట్లు కేంద్రం ఎన్నికల సంఘం

2లో

# మరోసారి దుమారం రేపుతోన్న మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు..

ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని అన్నారు తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు.మంత్రి కొండా సురేఖ తరచూ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం.. ఆ వ్యాఖ్యలకు వివరణ ఇచ్చుకోవడం రొటీన్‌గా మారిపోయింది. గతంలో ఫోన్ ట్యాపింగ్ కేసులోనూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కొండా సురేఖ కాంట్రవర్సీ కామెంట్స్ చేశారు. కొండా సురేఖ చేసిన ఆరోపణలు నిరాధారమని కేటీఆర్ కోర్టులో పరువు నష్టం దావా వేశారు. ఈ కేసులో మంత్రి కొండా సురేఖపై కేసు నమోదు చేయాలని కోర్టు పోలీసులను ఆదేశించింది. అంతే కాదు పైసలిస్తేనే మంత్రుల వద్ద ఫైల్స్ క్లియరవుతాయి అంటూ కొన్ని నెలల క్రితం కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్ అయ్యాయి. మంత్రి కొండా సురేఖ చేస్తున్న కామెంట్స్ పార్టీకి, ప్రభుత్వానికి తలనొప్పిగా మారుతున్న నేపథ్యంలో ఈ కాంట్రవర్సీలకు కాంగ్రెస్ ఎలా చెక్ పెడుతుందో చూడాలి.

# నేడు సిట్ ముందుకు బండి సంజయ్.. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ

తెలుస్తోంది. అయితే ఈ భేటీలో మాజీ పోలీస్ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నట్లు సమాచారం.గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేసిందన్న ఆరోపణలపై సిట్ విచారణ కొనసాగుతుంది. అయితే గతంలో తన ఫోన్, బంధువుల ఫోన్‌లు ట్యాప్ చేయబడ్డాయని బండి సంజయ్ ఆరోపించారు. ఇప్పటికే పలువురిని విచారించిన సిట్ ఆయన చేసిన ఆరోపణలపై బండి సంజయ్‌ను విచారించనుంది. ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఇంటెలిజెన్స్ బ్యూరో మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఉన్న విషయం తెలిసిందే.

# నోటిపికేషన్ విడుదల.. ఎన్డీయే కీలక నిర్ణయం

గురువారం అంటే ఆగస్ట్ 7వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పదవికి పోటీ చేసే అభ్యర్థి నామినేషన్ దాఖలు చేసేందుకు ఆగస్ట్ 21వ తేదీ చివరి తేదీగా ప్రకటించింది. ఇక 22వ తేదీన నామినేషన్ల పరిశీలన, 25వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ గడువు విధించినట్లు తెలిపింది. సెప్టెంబర్ 9వ తేదీన పోలింగ్, అదే రోజు ఓట్ల లెక్కింపు ఉంటుందని ఎన్నికల సంఘం విడుదల చేసిన నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది.జులై 21వ తేదీన జగదీప్ దన్‌ఖడ్ ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు. అనారోగ్య కారణాలతోనే తాను ఈ పదవికి రాజీనామా చేసినట్లు ఆయన ప్రకటించారు. అసలు అయితే ఆయన పదవీ కాలం 2027, ఆగస్ట్ వరకు ఉంది. ఈ నేపథ్యంలో ఉప రాష్ట్రపతి పదవికి ఎన్నిక అనివార్యమైంది.

# ఘనంగా బోనాల పండుగ



**నాగారం, నమస్తే హైదరాబాద్:(ఆగష్టు 07)** మండల పరిధిలోని వర్ధమానుకోట నాగారం,నాగారం బంగ్లా ఈటూరు, పసునూర్, లక్ష్మాపురం, మామిడిపల్లి, నర్సింహులగూడెం తదితర గ్రామాల్లో శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని బోనాల పండుగను ప్రజలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలను అలంకరించుకొని, డప్పుచప్పుళ్లు గ్రామంలోని పురవీధుల గుండ ర్యాలీగా వెళ్లి ముత్యాలమ్మ అమ్మవారికి బోనాలను నైవేద్యంగా సమర్పించారు. అలాగే టెంకాయలు సమర్పించి తమ, తమ మొక్కలను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మహిళలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# కుక్కలను రెడ్ క్రాస్ కి పంపించిన మున్సిపల్ సిబ్బంది



**ఘట్కేసర్ ఆగస్టు 7 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో కుక్కల బెడద చాలా ఉందని ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్ రాజేష్ కి ఫిర్యాదు అందడంతో, కమిషనర్ ఆదేశానుసారం సాయి నగర్ కాలనీ, మారుతి నగర్, గ్రూప్ వన్ కాలనీలోనీ 20 కుక్కలను రెడ్ క్రాస్ ఆఫ్ హైదరాబాద్ కి తరలించడం జరిగింది. రాజేష్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో ఎటువంటి సమస్య ఉన్న తెలపగలరని అని అన్నారు.

# ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక మార్గంలో నడుస్తూ దైవచింతనను పెంపొందించుకోవాలి-ఎస్సై ఎం.ఐలయ్య

**నాగారం, నమస్తే హైదరాబాద్: (ఆగస్టు 07)** ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక మార్గంలో నడుస్తూ దైవచింతనను పెంపొందించుకోవాలి అని స్థానిక ఎస్సై ఎం.అయిలయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని నరసింహులగూడెంలో గ్రామస్తులంతా ఐకమత్యంగా కలిసి నూతనంగా నిర్మించిన ముత్యాలమ్మ తల్లి గుడి వద్ద నిర్వహించిన బోనాల పండుగకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని ప్రతి ఒక్కరు ప్రశాంత వాతావరణంలో పండుగ వేడుకలు జరుపుకోవాలని సూచించారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలను సుఖసంతోషాలతో , పాడి పంటలతో అష్ట ఐశ్వర్యాలతో దీవించండి అని అమ్మవారిని వేడుకున్నారు. గ్రామంలోని మహిళలు అమ్మవారికి బోనాలతో మొక్కులు చెల్లించుకున్నారు. కొంతమంది దంపతులు కుటుంబ సమేతంగా విచ్చేసి అమ్మ వారిని దర్శించి కొబ్బరికాయలు, పూలు, పండ్లు దూప దీప నైవేధ్యాలతో మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు కరువు కాటకాలనుండి కాపాడడాలని ఎడ్ల బండ్లు, ట్రాక్టర్ల ను గుడి చుట్టూ తిప్పి అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు,ఎల్లయ్య ప్రభాకర్ , నరసయ్య వెంకన్న, మల్లేష్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు మహిళా సోదరీమణులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# డివిజన్ పరిధిలోని కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషి : కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** మియాపూర్ డివిజన్ పరిధిలోని బి కె ఎన్‌క్లేవ్ కాలనీలో పలు సమస్యలు, చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై జిహెచ్ఎంసి పలు విభాగాల సంబంధిత అధికారులు, కాలనీ వాసులు, స్థానిక నాయకులతో కలసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ కాలనీలో మౌలిక వసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, కాలనీ ప్రజలకు అందుబాటులో ఉంటూ రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం ఏఈ సంతోష్,ఎస్ ఆర్ పి కనక రాజు, కుర్మయ్య, శ్రీనివాస్, లింగయ్య, నవీన్,బి కె ఎనక్లేవ్ కాలనీ అసోసియేషన్ సభ్యులు,కాలనీ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, ఎం సి రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, పద్మ, రాజేందర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, జిహెచ్ఎంసి పలు విభాగాల సంబంధిత అధికారులు,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు కృషి : ఎమ్మెల్యే గాంధీ



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** చందానగర్ డివిజన్ పరిధిలోని మంజీర పైప్ లైన్ రోడ్డు, శివాజీ నగర్, భవాని పురం కాలనీ, భవాని పురం వికర్ సెక్షన్, శంకర్ నగర్, %ఖూ=% ఎనక్లేవ్ , ఇక్రిశాట్ కాలనీ, దీప్తి శ్రీ నగర్,అర్జున్ రెడ్డి కాలనీలలో లో రూ. 3 కోట్ల 33 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు వరద నీటి కాల్వ నిర్మాణం పనులకు పార్క్ ల ప్రహరీ గోడల నిర్మాణం పనులకు కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం శేరిలింగంపల్లి నియోజకవర్గం మరియు కాలనీల అభివృద్దే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం రూ. 3 కోట్ల 33 లక్షల రూపాయల తో మంజీర పైప్ లైన్ రోడ్డు, శివాజీ నగర్, భవాని పురం కాలనీ, భవాని పురం వికర్ సెక్షన్, శంకర్ నగర్, కేఎస్ఆర్ ఎనక్లేవ్ , ఇక్రిశాట్ కాలనీ, దీప్తి శ్రీ నగర్,అర్జున్ రెడ్డి కాలనీలలో సీసీ రోడ్ల నిర్మాణం పనులకు వరద నీటి కాల్వ నిర్మాణం పనులకు మరియు పార్క్ ల ప్రహరీ గోడల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగినది అని, మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. సంక్షేమం అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారి మార్గదర్శకం లో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# పారిశుద్ధ్య సిబ్బందికి పీపీఈ కిట్లను అందజేసిన ఎమ్మెల్యే గాంధీ

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి ,భారతి నగర్ డివిజన్ల పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య సిబ్బందికి శేరిలింగంపల్లి జోనల్ కార్యలయంలో జోనల్ కమిషనర్ హేమంత్ బొర?డే ,డీసీ శ్రీమతి శశిరేఖ , కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, ఏ ఏం ఓ హెచ్ శ్రీకాంత్ రెడ్డి లతో కలిసి పారిశుధ్య సిబ్బందికి ఎమ్మెల్యే గాంధీ పీపీఈ కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ పారిశుధ్య సిబ్బంది తల్లిదండ్రులతో సమానం అని , కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో వారి సేవలు మన పరిసర ప్రాంతాలను ,కాలనీ లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుతు,కాలనీ లలో ప్రశాంత వాతావరణం కల్పించుట కోసం పని చేస్తున్నారు అని, ఎప్పటికప్పుడు రోడ్లను శుభ్రంగా చేస్తూ నిత్య శ్రామికులు గా పనిచేస్తున్నారు అని , పరిసరాల పరిశుభ్రతే ధ్యేయంగా పనిచేస్తారు అని వారి సేవలను కొనియాడారు. పారిశుధ్య కార్మికుల జీతాలు పెంచాడమే కాకుండా వారి ఆరోగ్యము, రక్షణ కూడా మన బాధ్యత అని పారిశుధ్య కార్మికులను,ఎంటమాలజీ, పారిశుధ్య సిబ్బంది ని కాపాడుకోవాలనే ధ్యేయం తో గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారు సహృదయంతో ఆరోగ్య పరిరక్షణకు పీపీఈ కిట్ల ను పారిశుధ్య సిబ్బందికి అందచేయడం జరిగినది అని , పారిశుధ్య సిబ్బంది ఆరోగ్య భద్రతే మన భద్రత అని %ూాజ% చైర్మన్ గాంధీ గారు తెలియచేసారు.ఈ %ఠాజు% కిట్ల బ్యాగ్ లలో రెయిన్ కోర్ట్ , టోపి మాస్క్ లు , శానిటైజర్లు , కొబ్బరి నూనె ,సబ్బులు ,షూస్ ,హాండ్ గ్లౌస్ లు వంటి 11 రకాల వస్తువులు ఉంటాయి అని, వీటిని సద్వినియోగ పర్చుకొని విధి నిర్వహణ లో ఆరోగ్యము గా ఉండాలని %ూాజ% చైర్మన్ గాంధీ గారు తెలియచేసారు. మరియు విధుల్లో ఉన్నప్పుడు జీహెచ్ఎంసీ పారిశుధ్య సిబ్బంది తప్పనిసరిగా రక్షణ కిట్లు ధరించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అని సూచించారు. ప్రజలు పరిశుభ్రమైన వాతావరణంలో ఆరోగ్యవంతమైన జీవితం గడిపేందుకు నిరంతరం పనిచేస్తున్న పారిశుధ్య సిబ్బంది సేవలు వెలకట్టలేనివని ప్రశంసించారు. కిట్లను అందుకున్న కార్మికులు కూడా హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యే గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారబోయిన రాజు యాదవ్, మంత్రిప్రగడ సత్యనారాయణ, రంగస్వామి పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# పంచ కట్టు కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే-నాగేశ్వరరావు



**నమస్తే హైదరాబాద్ :** ,మండలం లోని వీరరాఘవుని కోట గ్రామంలో బుధవారం రాత్రి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వంకాయలపాటి మాల్యాద్రి మనవళ్లు వర్షిత్, శ్రీరామ్ పంచకట్టు కార్యక్రమంకు ఏం ఎల్ ఏ ఇంటూరినాగేశ్వరరావు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బోయిళ్ళ కొండపనాయుడు, పిడికిటి వెంకటేశ్వర్లు, పల్లపోతు వెంగళరావు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

# ఆర్టిస్ట్ డిపోను తనిఖీ చేసిన డిప్యూటీ సీటీఎం కే .రమేష్



**నమస్తే హైదరాబాద్ :** జిల్లా డిప్యూటీ సిటిఎం కె.రమేష్ డిపోను ఆకస్మిక తనిఖీ చేశారు.డిపో బస్టాండ్, గ్యారేజ్ లను సందర్శించారు.డిపో అభివృద్ధి కొరకు అనేక సూచనలనుతెలియజేశారు. ఆగస్టు 15 నుండి కొత్తగా ప్రారంభమయ్యే మహిళ స్త్రీ శక్తి పథకం (మహిళల ఉచిత బస్సు) పథకంపై గేట్ మీటింగ్ ఏర్పాటు చేసి సిబ్బందికి అనేక సూచనలనుతెలియజేశా రు. ప్రధానంగా మహిళల రద్దీని ఎలా అధిగమించాలని, వారితో మర్యాదగా ప్రవర్తించాలని, అదేవిధంగా వారిని గౌరవంగా గమ్యస్థానాలకు చేర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీనివాస రావు , అసిస్టెంట్ మేనేజర్ శివప్రసాద్ , ఎంఎఫ్ రాజలక్ష్మి, అనేకమంది ఉద్యోగులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# నాచారంలో ఘనంగా బిజెపి నేత పోతగాని గోపాల్ గౌడ్ జన్మదిన వేడుకలు





**ఉప్పల్, ఆగస్టు 7 ( నమస్తే హైదరాబాద్):** నాచారం డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు, మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ జన్మదిన వేడుకలు డివిజన్ బిజెపి నాయకులు, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో వారి నివాసం వద్ద అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు పార్టీలకు అతీతంగా నాయకులు, వలు కాలనీ సంఘాల సభ్యులు,కులసంఘాల నాయకులు,జేఏసీ సభ్యులు,వ్యాపారవేత్తలు కాలానీవాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని గోపాల్ గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ సందర్భంగా పోతగాని గోపాల్ గౌడ్ మాట్లాడుతూ నా జన్మదినాన్ని పురస్కరించుకొని నాకు ప్రత్యక్షంగాను,పరోక్షంగా పార్టీలకు అతీతంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపి నన్ను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున హృదపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

నాపై మీరు చూపిన ప్రేమ,అభిమానానికి నా కృత్షతలు.ఈ ప్రేమ,అభిమానం ఎల్లపుడు నాపై ఇలానే ఉండాలని ఉంటాయాని ఆశిస్తున్నాను.అదేవిదంగా అధికారం, పదవి ఉన్న లేకున్నా ఎల్లపుడు ప్రజ సేవలో, అందరికి అందుబాట్లో ఉంటానని నాచారం డివిజన్ అభివృద్ధి కి తోడ్పడతానని తెలియచేసారు.మరోసారి అందరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావుకి స్వాగతం పలికిన బిజెపి నాయకులు



**ఘట్కేసర్ ఆగస్టు 7 (నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఘట్కేసర్ చౌరస్తా డానో కంపెనీ వద్ద భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు నీ స్వాగతం పలికిన ఘట్కేసర్ మున్సిపల్ అధ్యక్షులు కోమ్మిడి మహిపాల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, మున్సిపల్ మాజీ అధ్యక్షులు వి హనుమన్, మాజీ మండల అధ్యక్షులు ప్రవీణ్ రావు, సీనియర్ నాయకులు కంభం లక్ష్మారెడ్డి, మున్సిపల్ ఉపాధ్యక్షులు గుండ్ల రామతీర్థ, బీజేవైఎం అధ్యక్షులు కొమ్మిడి విక్రాంత్ రెడ్డి, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిరుమలనగర్ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పర్యవేక్షించి , విద్యార్థులతో సమపంక్తి భోజనం చేసిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్





**ఉప్పల్ , ఆగస్టు 7 ( నమస్తే హైదరాబాద్ )** మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని తిరుమలనగర్ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని రుచిచూసి, విద్యార్థులతో కలిసి కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన విధంగా మధ్యాహ్న భోజనంలో మెనూను ఖచ్చితంగా పాటించాలని, మధ్యాహ్న భోజనంలో నాణ్యమైన సరుకులను వాడాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ విద్యార్థినీ విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకానికి వినియోగించే సరుకుల స్టోర్ ను పరిశీలించారు. సరుకుల వివరాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు జానకి కుమారి, శాంత భాయ్, అరుణ దేవి, మాధవి, దేవి, సరిత, కృష్ణమూర్తి, పద్మ, కవిత, అనిత, కాలనీ అధ్యక్షులు మల్లేష్ గౌడ్, మురళీ చారి, నిసార్ అహ్మద్ గోరి తదితరులు పాల్గొన్నారు.

# గాంజా కలిగి ఉన్న వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ తరలించిన పోలీసులు







**పోచారం ఆగస్టు 7 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడలో వెల్లారు ప్రభు కుమార్ అలియాస్ వరుణ్, అబ్దుల్ హమీద్ అలియాస్ అహ్మద్ మీ గాంజా 50 గ్రాములు ఉన్నందున 7.8. 2025 9 .45 నిమిషాలకు ఆర్జీకే కాలనీలో అరెస్ట్ చేయడం జరిగింది. వారి వద్ద నుంచి 50 గ్రాముల గాంజా, యమహా మోటార్ సైకిల్ ఒకటి, వివో సెల్ఫోన్ ఒకటి సీజ్ చేయడమైనది. వివరాల్లోకెళ్తే అహ్మద్ దూల్పేట్ నుండి 100 గ్రాముల గంజా కొనుక్కొని వచ్చి, వరుణ్ కి 50 గ్రాముల గంజాను 500కు అమ్మగా, మిగతా గాంజాను ఎక్కువ రేటుకు అమ్ముదామని ఒక ప్లాస్టిక్ కవర్లో వికలాంగుల కాలనీ పార్కులో ఉండగా విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు పట్టుకున్నామని తెలిపారు. ఇద్దరినీ విచారించి, రిమాండ్కు పంపమని తెలిపారు.

# బాలాజీ మెడికల్ హాల్ నీ ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, ఆగస్టు 7 ( నమస్తే హైదరాబాద్):** కాప్రా సర్కిల్ ఏఎస్ రావునగర్ డివిజన్ కుషాయిగూడ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన బాలాజీ మెడికల్ హాల్ నీ గురువారం ముఖ్య అతిథిగా హాజరై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు సుజాత దంపతులు కు శుభాకాంక్షలు తెలిపారు. సరసమైన ధరలకు అనుగుణంగా మందులు ప్రజలకు అందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాచారం కార్పొరేటర్ సాయి జన్ శేఖర్, కాప్రా డివిజన్ టిఆర్ఎస్ యువ నాయకుడు గోగికార్ శివకుమార్, డివిజన్-2కు చెందిన ప్రముఖ బిఆర్ఎస్ నాయకులుమైపాల్ రెడ్డి, కుమారస్వామి, రహీం, మురళి పంతులు, బద్రుద్దీన్, మహేష్ గౌడ్, రేగళ్ల సతీష్ రెడ్డి, మల్లారెడ్డి, జయకృష్ణ, సంపత్, కొండల్ గౌడ్ ఆనంద్, గోలి శీను, గోవర్ధన్ చారి, సదాశివాచారి, హాజరై అభినందనలు తెలిపారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టుకొని కేసు నమోదు చేసిన ఎస్సై తేజంరెడ్డి



**గుండాల (నమస్తే హైదరాబాద్):** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం నూతనంగా వచ్చిన ఎస్సై తేజం రెడ్డి కొద్ది రోజుల్లోనే బండ కొత్తపల్లి గ్రామంలోని ఇసుకపై ఉక్కు పాదం మోపారు. గురువారం తెల్లవారుజామున రెండున్నర గంటలకు దొంగ సాటుగా చీకటి కుమార్ స్వామి ట్రాక్టర్ తో ఇసుక వాగులో దిగి లోడు నింపుతుండగా విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై తేజం రెడ్డి పెట్రోలింగ్ నిర్వహించగా బండ కొత్తపల్లి గ్రామం నుండి రామవరం గ్రామం లో ఇసుక అన్లోడింగ్ చేయడానికి వెళుతున్నటువంటి ట్రాక్టర్ ను ఆపి తనిఖీ చేయుగా దానిలో ఇసుక ఉండడాన్ని గమనించి పర్మిషన్ ఉన్నదా అని అడగగా వారు అక్కడి నుండి తప్పించుకొని వెళ్లిపోయాడు ట్రాక్టర్ ఓనర్ చీకటి కుమార్ స్వామి ట్రాక్టర్ పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి అతనిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా మండల ప్రజలు మరియు రైతులు ఎస్సైని అభినందనలతో ప్రశంసించారు సందర్భంగా ఎస్సై తేజంరెడ్డి మాట్లాడుతూ బండ కొత్తపెల్లి గ్రామానికి చెందిన ఇసుక ట్రాక్టర్లు ఎవరైనా అక్రమంగా రాత్రి పగలు దొంగ సాటుంగ ఇసుక తరలిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ శ్రేణులు, కాలనీవాసులు

## ౧- మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో





**ఉప్పల్, ఆగస్టు 7 ( నమస్తే హైదరాబాద్):** మల్లాపూర్ 5 వ డివిజన్ లో ని గ్రీన్ హిల్స్ కాలనీ ఫేస్ -2 కి నూతన డ్రైనేజ్ పైప్ లైన్ నిర్మాణం కోసం సుమారు రూ.48 లక్షల రూపాయలు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు చేసిన సందర్భంగా మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కప్పర సాయికిరణ్ గౌడ్ మాట్లాడుతూ కాలనీవాసులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నెరవేర్చమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మల్లాపూర్ అభివృద్ధి కోసం లక్షలాది రూపాయలు మంజూరు చేస్తూ అభివృద్ధికి పాటుపడుతున్న ఆయనకు మల్లాపూర్ ప్రజలు రుణపడి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దంతూరి రాజు గౌడ్, జెమిలా బేగం, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోయగూర బాలరాజ్, ఎస్ సి. సెల్ అధ్యక్షులు మనోహర్, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ జైనాబి, పర్వతాలు, ముజీద్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుపుల జయంత్, ప్రణీత్, అజిమ్ కాలనీ అధ్యక్షులు అల్తాప్, మురళి, విజయ్, ప్రశాంత్ నాయకులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన తవిడ బోయిన గిరిబాబు



**ఉప్పల్, ఆగస్టు 7 ( నమస్తే హైదరాబాద్):** తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం ఢిల్లీలో నిర్వహిస్తున్న కాంగ్రెస్ ఉద్యమానికి మద్దతుగా పాల్గొన్న రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తవిడబోయిన గిరిబాబు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో జరుగుతున్న నిరసన కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి సృష్టిస్తున్నాయని, బీసీలకు న్యాయం జరగాల్సిన సమయం ఆసన్నమైందని అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యకర్తలకు అభినందనలు తెలియజేస్తూ, ఈ ఉద్యమాన్ని విజయసంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయ్యారని సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా స్నేహపూర్వక వాతావరణంలో సెల్ఫీ దిగారు.

## ఎస్ఆర్సీ 6వ వార్షికోత్సవ వేడుకలో ముఖ్యఅతిథిగా హాజరైన ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్‌రెడ్డి





**ఉప్పల్, ఆగస్టు 7 ( నమస్తే హైదరాబాద్ ):** సైంటిఫిక్ రీసెర్చ్ అండ్ కమ్యూనిటీ 5వ వార్షికోత్సవ వేడుకలో ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి , గౌరవ అతిథులుగా కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి లు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వేడుక ప్రారంభించారు. ఈ సందర్భంగా మందుముల పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ– కాంగ్రెస్ యువనాయకులు– సైంటిఫిక్ రీసెర్చ్ అండ్ కమ్యూనిటీ వ్యవస్థాపకులు తన్నీరు శ్రీహరి ఒక్కరుగా ప్రారంభించి కార్పొరేట్ స్థాయిలో సంస్థను అభివృద్ధికి తీసుకొచ్చి 6వ వార్షికోత్సవ వేడుకను నిర్వహించడం అభినందనీయం అని తెలిపారు . స్టార్టప్ సంస్థను స్థాపించాలనే నేటి తరం యువతకు శ్రీహరి మార్గదర్శకులు అని అభినందించారు .విద్యావంతులైన యువత ప్రభుత్వ ఉద్యోగాలకై ప్రయత్నిస్తూనే స్టార్టప్ కంపెనీలు , స్వయం ఉపాధి సంస్థలను స్థాపించాలని కోరారు .కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి మాట్లాడుతూ– ఎస్ ఆర్ సి, సి ఈ ఓ. తన్నీరు శ్రీహరి స్థానిక విద్యావంతులు ఎస్ ఆర్ సి సంస్థను స్థాపించి స్థానిక యువతకు ఉపాధి కల్పించడం యువతకు స్ఫూర్తిదాయకులని అభినందించారు. తాను ఉపాధి కల్పిసస్తూ 70మంది ఉద్యోగుల కుటుంబాలకు బాసటగా నిలవడం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్,మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ , లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షులు బి. శివరామ కృష్ణ, కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు–ఏ ఎస్ రావ్ నగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు కొత్త అంజిరెడ్డి,సిపిఎం నాయకులు కురునెల్లి వెంకట్, కాప్రా ప్రధానోపాధ్యాయులు వి రామ్ రెడ్డి అతిథులుగా హాజరై ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు అవార్డులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం లో కాప్రా డివిజన్ కాంగ్రెస్ నాయకులు పి పవన్ కుమార్, పడమటి మల్లారెడ్డి, బాబురావు,కొబ్బనూరి నాగరాజు శ్రీధర్ రెడ్డి,సంతోష్ చారి, జి సత్యనారాయణ, తోట కూర శ్రీకాంత్, మూర్తూజా,బాలయ్య, ప్రదీప్ ,అహ్మద్,ఆకుల సంతోష్, మనోజ్ కుమార్, కనకరాజు ,హరి , విజయ్, దయ తదితరులు స్థానిక నాయకులు ఎన్ మహేష్, సత్తయ్య, సత్యనారాయణ, కుమార్, రామకృష్ణ తదితరులు ఎస్ ఆర్ సి ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో మంత్రి పొంగిలేటిని కలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్



**ఉప్పల్, ఆగస్టు 7 ( నమస్తే హైదరాబాద్):** తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం ఢిల్లీలో నిర్వహిస్తున్న కాంగ్రెస్ ఉద్యమానికి మద్దతుగా పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్, రాము గౌడ్, శ్రీకాంత్ ఢిల్లీలో మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి తో మర్యాదపూర్వకంగా కలిశారు . ఈ సందర్భంగా నాయకులు పార్టీ శ్రేణుల ఐక్యత, ఉద్యమ విజయంపై మంతనాలు జరిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో జరుగుతున్న నిరసన కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి సృష్టిస్తున్నాయని, బీసీలకు న్యాయం జరగాల్సిన సమయం ఆసన్నమైందని వారు అభిప్రాయపడ్డారు. మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి నాయకులకు కార్యకర్తలకు అభినందనలు తెలియజేస్తూ, ఈ ఉద్యమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయ్యారని పేర్కొన్నారు . ఈ సందర్భంగా నేతల మధ్య స్నేహపూర్వక వాతావరణంలో సెల్ఫీ దిగారు.

## యుద్ధ ప్రాతిపదికన ఉప్పల్ చిల్కానగర్ ప్రధాన రహదారి కల్వర్టు పనులు పూర్తి చేస్తాం : కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్

### ఉప్పల్ ... చిల్కానగర్ ప్రధాన రహదారి బాక్స్ కల్వర్టు పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల

**ఉప్పల్, ఆగస్టు 7 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ చిల్కానగర్ ప్రధాన రహదారి లో 17 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న బాక్స్ కల్వర్టు పనులను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ గురువారం పర్యవేక్షించారు.అనంతరం కార్పోరేటర్ గీతా ప్రవీణ్ జిహెచ్ఎంసి అధికారులతో మాట్లాడుతూ బాక్స్ డ్రైన్ నిర్మాణ సమయంలో కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అధికారుల పర్యవేక్షణ ఉండాలని, బాక్స్ డ్రైన్ పనులను త్వరతగతిన పూర్తయ్యే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఉప్పల్ నుండి చిల్కానగర్ నుండి ఎక్కువ మంది ప్రజలు ఉపయోగించే రోడ్డు కాబట్టి, వేరే ప్రాంతాలకు వెళ్లడానికి కూడా ఇది ప్రధాన రహదారి కాబట్టి అధికారులు దీనిపై అధిక చొరవ చూపి వీలైనంత తొందరలో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది. కార్యక్రమంలో డి.ఈ. వెన్నెల గౌడ్, ఏ.ఈ. రాధిక, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, బాణాల నారాయణరెడ్డి, షఫీ, గడ్డ బాలు ,బంటి గౌడ్, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్ఎస్ఎల్ ఈస్ట్ కౌంటీ ముట్యుయల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ నూతన కార్యవర్గం



**ఉప్పల్, ఆగస్టు 7 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ ఎన్ఎస్ఎల్ ఈస్ట్ కౌంటీ ఫస్ట్ లార్గెస్ట్ హై రైస్ గేటెడ్ కమ్యూనిటీ, హైదరాబాద్ ఈస్ట్ కన్సిస్టింగ్ – 2 టవర్స్, ఎన్ఎస్ఎల్ ఈస్ట్ కౌంటి మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. చైర్మన్ గా ఎం బాలకృష్ణ ప్రసాద్, వైస్ చైర్మన్ గా కె శ్రీనివాస్, కార్యదర్శిగా ఎస్. వి. రమణ, కోశాధికారిగా గిరి ప్రసాద్ పోకల, జాయింట్ సెక్రెటరీగా డాక్టర్ వినయ్ కుమార్ నాగు,డైరెక్టర్లుగా మూతల సురేంద్ర, ఎ. జితేంద్రచారీ జితేంద్ర చారి, కె. సురేందర్ రెడ్డి,డి. రాము, పి.సంతోష్, డాక్టర్ వెంకటేశ్వర్లు, జైపాల్ రెడ్డి, జి ఉమేష్, డి.ప్రవీణ్, విజయ్ కె బీర్వాల్ తదితరులు ఎన్నికయ్యారు.

## శ్రీ నల్ల పోచమ్మ, రేణుక ఎల్లమ్మ దేవాలయాలను సందర్శించిన నందికొండ పీఠాధితులు జగద్గురు డాక్టర్ శ్రీ కాతేంద్ర స్వామి

### – పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్, కార్పొరేటర్లు బండారు శ్రీవాణి వెంకట్రావు, కక్కిరేణి చేతన హరీష్





**ఉప్పల్, ఆగస్టు 7 ( నమస్తే హైదరాబాద్ ):**నందికొండ పీఠాధీశులైన జగద్గురు శ్రీశ్రీశ్రీ డా. శ్రీకాంతేంద్ర స్వామి విజయ యాత్రలో భాగంగా శ్రీ నల్ల పోచమ్మ ,శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం కామాక్షి పురం, వివేక నగర్, రామంతపూర్ దేవాలయాన్ని సందర్శించి భక్తులకు ప్రవచనాలు తెలియజేసి భక్తులకు ధర్మసందేహాలు ఆశీర్వచనాలు ఇవ్వడం జరిగింది. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉప్పల్ మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు ఎన్. వి. ఎస్. ఎస్. ప్రభాకర్ , రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు , హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ , ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్, ఉప్పల్ మాజీ కౌన్సిలర్ చింతోజు శ్రీనివాసాచారి, తంగళ్ళపల్లి లింగం చారి, ఈశ్వర చారి, అశోక్ రాజా, సత్యనారాయణ చారి, నరసింహచారి, రాములు, సిలివేరు నరసింహ, నాగరాజు, దుర్గేష్, ఉలుగొండ నారాయణదాసు,తమ్మలి రవి, పలుగుల అంజయ్య పటేల్, కల్మకల లింగం, దర్శనాల సుధాకర్, శీలం సుధా, అరుణ, రంగమ్మ, కిరణ్, మధుసూదన్ గౌడ్, రత్నం చారి, మురళీధర్ చారి, సంజీవరెడ్డి, కూర ఆంజనేయులు, విజయ్ రెడ్డి, వేముల తిరుపతయ్య కాలనీవాసులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫరీద్ అంత్యక్రియలకు సూర్యశ్రీ ట్రస్ట్ రూ.10 వేలఆర్థిక సహాయం అందజేత

**నమస్తే హైదరాబాద్)**ఫరీద్అంత్యక్రియలకు సూర్యశ్రీ ట్రస్ట్ ఆర్థిక సాయంఒంగోలు శ్రీనివాస థియేటర్ రోడ్డు ఎన్టీఆర్ నగర్ లోనివాసముంటున్న వృద్ధురాలు సడమాకి కృష్ణమ్మ ఏకైక కుమారుడు ఫరీద్ అనారోగ్యంతో మరణించాడు. అంత్యక్రియలకు డబ్బులు లేక ఇబ్బంది పడుతూ సోషల్ మీడియా ద్వారా సూర్యశ్రీ ట్రస్ట్ సెక్రెటరీ సర్దార్ భాష చేస్తున్న సేవా కార్యక్రమాలు తెలుసుకొని స్థానికులు సర్దార్ సంప్రదించారు వెంటనే స్పందించిన సర్దార్ దాతలు బర్వాదాస్ మాదాల అర్జున్ సుభాష్ మండవ ల ఆర్థిక సహకారంతో పదివేల రూపాయలు మట్టి ఖర్చులకు
సూర్యా శ్రీ ట్రస్టు సెక్రెటరీ షేక్ సర్దార్ భాషా
మానవత సేవా సంస్థ ట్రస్ట్ చైర్మన్ మారెళ్ళ సుబ్బారావు చేతుల మీదగా అందజేశారు . ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ సూర్యశ్రీ దివ్యంగుల చారిటబుల్ ట్రస్ట్ ఎంతోమంది నిస్సయిలైన పేదలకు అండగా ఉంటుందని లు, రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు ఎన్. వి. ఎస్. ఎస్. ప్రభాకర్ , రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు , హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ , ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్, ఉప్పల్ మాజీ కౌన్సిలర్ చింతోజు శ్రీనివాసాచారి, ఈరోజు ఫరీద్ అంత్యక్రియలకు మానవత్వంతో సహకారం అందించిన దాతలకు ధన్యవాదాలను తెలిపారు. ఎన్టీఆర్ నగర్ లోస్థానికులు మానవత్వంతో హరీష్ అంత్యక్రియలు నిర్వహించారు. ట్రస్ట్ సెక్రెటరీ సర్దార్ భాష మాట్లాడుతూ ఏ ఆధారం లేని కృష్ణమ్మ కు సూర్య శ్రీ ట్రస్ట్ తరపున జీవనోపాధికి ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు .



## ఇబ్రహీంపట్నం మండలం విద్యాశాఖధికారి-2గా నియమితులైన 'మాలిని' ఘనసత్కారం చేసిన పాఠశాల సిబ్బంది ..!



**నమస్తే హైదరాబాద్ :** జడ్పీహెచ్ఎస్ స్కూల్ కొటికలపూడి పాఠశాల ప్రధానోపాధ్యాయిని పి.వి.మాలిని ఇబ్రహింపట్నం మండల విద్యాశాఖధికారి -2 గా నియమితులైన సందర్భంగా జడ్పీహెచ్ఎస్ కొటికలపూడి తోటి ఉపాధ్యాయులు మరియు గ్రామ పెద్దలు ఘనంగా సత్కరించటం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు నరేంద్ర మాట్లాడుతూ ఎంతో నిబద్ధతతో పనిచేసేవారికి పదవులు వెతూక్కుంటూ వస్తాయి అని ఈ పదవికి 'మాలిని'నూరు శాతం అర్హులు అని పేర్కొన్నారు. అనంతరం పి.వి. మాలిని మాట్లాడుతు ప్రభుత్వం వారు సూచించిన ఈ పదవికి తన వంతగా శక్తివంచన లేకుండా పని చేసి ప్రభుత్వ పాఠశాలల పనితీరు మెరుగుపరిచే విధంగా బాధ్యతలను నిర్వహిస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో పాఠశాల సిబ్బంది వల్లెపు నరేంద్ర,ఖాసీం,అర్మస్ట్రాంగ్ మరియు తదితరులు పాల్కొనారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న శాసనసభ్యులకు కన్నా గారు



**నమస్తే హైదరాబాద్ :** సత్తెనపల్లి పట్టణం రఘురామ్ నగర్ ప్రజావేదిక నందు సత్తెనపల్లి నియోజకవర్గ పొలిటికల్ మేనేజర్ దరువూరి నాగేశ్వరావు గారి జన్మదిన సందర్భంగా. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు.శ్రీ కన్నా లక్ష్మీనారాయణ గారు

ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలి.. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు



**నమస్తే హైదరాబాద్ :** ,ఏరియా హాస్పిటల్ ను ఎమ్మెల్యే ఇంటూరు నాగేశ్వరావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు .అవుట్ పేషెంట్ విభాగం అత్యవసర విభాగం, జనరల్ వార్డులు, ప్రసూతి వార్డులు వంటి అన్ని విభాగాలను సందర్శించి, రికార్డులను పరిశీలించారు. వైద్యుల హాజరు శాతం, నర్సింగ్ సిబ్బంది పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న వైద్యం, మందుల లభ్యత, ఆహారం, పరిశుభ్రత తదితర అంశాలపై ఆరా తీసి, ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

## శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారికి చిన్నారి హాస్పిటల్ విరాళం రూ 25000/-

**నమస్తే హైదరాబాద్ :** గ్రామ దేవత ఆదిపరాశక్తి శ్రీశ్రీశ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి అనివేటి మండపం నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. అనివేటి మండప నిర్మాణానికి భక్తులు తమ వంతు విరాళాలను అందజేస్తున్నారు. బుధవారం కందుకూరు పట్టణంలోని చిన్నారి హాస్పిటల్ డాక్టర్లు డాక్టర్ మహేష్ రెడ్డి, డాక్టర్ ఇంద్రాణి దంపతుల కుమారులు గోళ్ళమూడి వెంకట పణి అభిరామిరెడ్డి, గొల్లమూడి వెంకట ధీరజ్ రామ్ రెడ్డి ల పేరుమీద రూ 25000/-లు అమ్మవారికి కానుకగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కొడాలి కోటేశ్వరరావుకు అందజేశారు. అమ్మవారి ఆశీస్సులు వారికి వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.

# పత్తి పంటను పరిశీలించిన జిల్లా కోఆర్డినేటర్.

**నమస్తే హైదరాబాద్ :** పల్నాడు జిల్లా,మాచర్ల నియోజకవర్గం,దుర్గి మండలంలోని ఓబులేసుని పల్లె గ్రామంలో ప్రత్తి పంటను జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.నగేష్ ప్రతి పంటను పరిశీలించారు. పత్తి పంట పైన ఎటువంటి గులాబీ రంగు పురుగు ఆశించలేదని తెలపడం జరిగింది. ప్రతి రైతు కూడా పత్తి పంటలు వేసిన రైతులు తమ పొలాల్లో ఎకరానికి లింగాకర్షణ బుట్టలు 20ని ఉంచుకోవచ్చుగా కోరడమైనది.బుట్టలో కూడా దాన్ని ఉధృతిని గమనించి ఎనిమిది నుంచి పది ఉన్నట్లయితే సైపర్ మైత్రిన్ 25% ఈసీ నీ ఎకరాకు 250 గ్రాములు లేదా సైపర్ మైత్రిన్ 10% ఇసి నీ గులాబీ రంగు పురుగు ఉధృతిని తగ్గించుకో ఉండకు పిచికారి చేయాలి ఇటీవల కురిసిన వర్షాలకు మొక్కల ఆకుపైన మచ్చలు వస్తున్నవి వీటి నివారణకు ప్రోపిక్ఒంజోలు అనే ముందును ఒక గ్రాము ఒక లీటర్ నీటికి కలిపి పిచ్చికారి చేయాలి లేదా హెక్సా కొనజోల్ 1.5ఎంల్ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో డాట్ కోఆర్డినేటర్ సిఎం నగేష్ మండల వ్యవసాయ అధికారి శ్రీ వై.అమీర్ రెడ్డి మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.



తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ పొలిటికల్ మేనేజర్ శ్రీ దరువూరి నాగేశ్వరరావు గారి జన్మదినం పురస్కరించుకొని సత్తెనపల్లి నియోజకవర్గ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు రోగులకు అన్నదానం మరియు పండ్లు పంపిణీ కార్యక్రమము జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బలిజేపల్లి సురేష్ కుమార్ గారు ,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు బండారు నాగరాజు గారు ,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధికార ప్రతినిధి బొజ్జ కాంతారావు గారు ,ఎస్సీ సెల్ నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెలిశాల వెంకటరావు గారు, ఎస్సీ సెల్ నియోజకవర్గ కార్యదర్శి చిలకా చంటి గారు, ఎస్సీ సెల్ నియోజకవర్గ ఐటీడీపీ చింతపల్లి అజయ్ కుమార్ గారు ,40వ బూత్ కన్వీనర్ కూచిపూడి జీవ అచ్యుత రాజు గారు, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు గుంటూరు ఆశీర్వాదం గారు ,పట్టణ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మాలపాటి నవీన్ గారు, ప్రభుదాస్ గారు, కోటేశ్వరరావు గారు తదితరులులిచిలుక మనోహర్లి ఐటిడిపి నియోజకవర్గం కార్యనిర్వహణ కార్యదర్శి చిలక రమేష్ విద్య కమిటీ చైర్మన్ చిలక అజయ్ తదితరులు పాల్గొన్నారు ......




## కొమ్మాలపాటికి మంత్రి పదవి ఇవ్వాలని రక్తంతో లేఖ



**నమస్తే హైదరాబాద్ :** పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు , మాజీ పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు సీనియర్ నాయకులు కొమ్మలపాటి శ్రీధర్ కి ఎమ్మెల్సీగా ఇచ్చిన వాగ్దానాన్ని చంద్రబాబుగారు నిలబెట్టుకొని వెంటనే ఎంఎల్సి ఇచ్చి మంత్రివర్గంలోకి చోటు కల్పించాలని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెదకూరపాడు నియోజకవర్గ బెల్లంకొండ నాయకులు కేబీఆర్ యువసేన రక్తంతో గురువారం లేఖ రాశారు ఆంధ్రుల ఆరాధ్య దైవం చంద్రబాబు గారికి, డిప్యూటీ సీఎం మహా నాయకులు పవన్ కళ్యాణ్ గారికి, యువ నాయకులు మంత్రి లోకేష్ గారికి కొమ్మలపాటికి స్థానం కల్పించాలని అంటూ లేఖలో ప్రస్తావించారు



పోయినసారి ఎన్నికలలో చంద్రబాబు పెదకూరపాడు నియోజకవర్గం కోసూరు లోఎన్నికల ప్రచారానికి మహాసభ నిర్వహించినప్పుడు పెదకూరపాడు నియోజకవర్గ ప్రజల సాక్షిగా కొమ్మలపాటికి ఎమ్మెల్సీ ఇస్తానని వాగ్దానం చేశారు ఇచ్చిన వాగ్దానాన్ని చంద్రబాబు నిలబెట్టుకోవాలని రిజర్వేషన్లు పక్కనపెట్టి ప్రాముఖ్యత ఇవ్వాలని అభిమానులు ప్రజల సైతం అంటున్నారు

## పోస్టర్లు ఆవిష్కరించిన కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** భగత్ సింగ్ గణేష్ కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 27వ తేదీ నుండి సెప్టెంబర్ 2 వరకు కావలి పట్టణంలోని బ్రిడ్జి సెంటర్ లో నిర్వహించనున్న వినాయక చవితి వేడుకలకు సంబంధించిన పోస్టర్స్ ను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గురువారం కార్యాలయంలో ఆవిష్కరించారు. ప్రశాంత వాతావరణంలో వేడుకలను నిర్వహించాలని ఆయన భగత్ సింగ్ కమిటీని కోరారు.

## భూసార పరీక్షలను చేయించుకోవాలి..

**నమస్తే హైదరాబాద్ :** మండలంలోని జి. వేకపాడు గ్రామంలో మండల వ్యవసాయాధికారి అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో ఆత్మ పథకం కింద భూసార పరిరక్షణ పై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యవసాయధికారిణి గీతా ప్రకాష్, భూసార పరీక్షలు, పచ్చి రొట్ట పైర్ల సాగు వాటి ప్రాముఖ్యత ను గురించి వివరించారు. అనంతరం కంది పైరులో విత్తన శుద్ధి చేసుకునే పద్ధతులను చేసి చూపించారు. ఈ కార్యక్రమం లో సాంకేతిక వ్యవసాయాధికారి జి. మధు, వి ఏ ఏ అవినాష్, గ్రామ సర్పంచ్ బ్రహ్మయ్య, గ్రామ నాయకులు సుబ్బా రెడ్డి రైతులు పాల్గొన్నారు.




# పలు కార్యక్రమాలలోపాల్గొన్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** ,ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పలు కార్యక్రమాలకు గురువారం హాజరయ్యారు. పట్టణం లోని మాగుంట పార్వతమ్మ ట్రంక్ రోడ్ పై నూతనంగా ఏర్పాటు చేసిన రాయలసీమ రుచులు హొటల్ ను ఆయన ప్రారంభించారు..హొటల్ యాజమాన్యం ఆయన కు ఘన స్వాగతం పలికారు. భోజన ప్రియులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్నిఅందించి ఆందరి ఆధరాభిమానాలు చూరగొనాలని హొటల్ యాజమాన్యాన్ని కోరారు. కావలి పట్టణం కో-ఆపరేటివ్ కాలనీకి చెందిన గొట్టిపాటి నరసింహ ప్రసాద్ నాయుడు సోదరుడు ఉమా మహేశ్వర నాయుడు వివాహ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన సత్యనారాయణ స్వామి వ్రత కార్యక్రమంలో ఆయన పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కావలి పట్టణానికి చెందిన పేపాల రోశయ్య కుమార్తె నిహారిక నిశ్చితార్థ కార్యక్రమం హొటల్ ఎస్ఆర్ పార్క్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. కావలి పట్టణం శాంతి నగర్ కు చెందిన పత్తిపాటి సుబ్రహ్మణ్యం-రమాదేవి దంపతుల కుమారుడు సతీష్ కుమార్ వివాహ గంధపు నలుగు కార్యక్రమం జమ్మలపాలెంలోని ఎస్ విఆర్ గార్డెన్స్ లో జరిగింది. ఈ వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వరుడిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వామ్మో.. ఏం వాన.. హైదరాబాద్‌లో ఎటుచూసినా నీరే.. బయటకు రావొద్దు..

. ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్ అయింది.. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో, పంజాగుట్ట, అమీర్‌పేట, %వా=% నగర్, షేక్ పేట, మణికొండ.. ఇలా అన్ని ప్రాంతాల్లో కుండపోత వర్షం కురిసింది.. పలు ప్రాంతాల్లో గాలి దుమారం బీభత్సం సృష్టించింది.. ప్రధాన రహదారులపై వర్షపు నీరు నిలవడంతో ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్ అయింది.. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.. భారీ వర్షాల నేపథ్యంలో మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాలు రంగంలోకి దిగాయి..

# నులి పురుగుల మాత్రల పంపిణీ విజయవంతం చేయండి ఎమ్మార్వో నాగరాజు

**నమస్తే హైదరాబాద్ :** ఈనెల 12వ తేదీన నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం జయప్రదం చేయాలని గురువారం పిలుపునిచ్చారు కోసూరు మండల తాసిల్దార్ వెంకట నాగరాజు మండలంలోని 19 సంవత్సరాల పిల్లలకి ఆల్బెండజోల్ మాత్రలు వేసేలా అధికారులు చూడాలని సూచించారు మండల అభివృద్ధి అధికారి కార్యాలయం సమావేశం మందిరం లో నిర్వహించిన అన్ని శాఖల సమన్వయ కమిటీ సమావేశంలో తాసిల్దార్ పాల్గొని పై విధంగా తెలియజేశారు ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను కరపత్రంల ను ఆవిష్కరించారు అనంతరం సంబంధిత విద్యాశాఖ మహిళా శిశు అభివృద్ధి శాఖ వైద్య ఆరోగ్యశాఖ రెవిన్యూ శాఖ గ్రామ సచివాలయ శాఖ వారు ఈ కార్యక్రమానికి సమన్వయంతో ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆదేశించారు వైద్యాధికారిని సిరి చందన మాట్లాడుతూ బాల బాలికల జీర్ణ వ్యవస్థలో చేరిన నులిపురుగుల వలన రక్తహీనత ఏర్పడుతుందని, అందుకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండుసార్లు నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని అంగనవాడి కేంద్రాల్లో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో జూనియర్ కళాశాల లో సాంకేతిక కళాశాల ల్లో నిర్వహిస్తుందని తెలియజేశారు ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ మాట్లాడుతూ కడుపులో నులిపురుగులతో పిల్లలు అనేక అనారోగ్య సమస్యలతో బాధపడుతుంటారని, వారి శారీరక, మానసిక ఎదుగుదలపై నులిపురుగులు తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని ఈ నేపథ్యంలో నులిపురుగులను నిర్మూలించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం




చేపడుతున్నట్లు ఆయన తెలిపారు ఆగస్టు 12వ తేదీన ఎవరైనా మాత్రలు వేసుకోకపోతే ఆగస్టు 20వ తేదీన వారు మాత్రలు వేసుకునేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు కాంద్రు కాశయ్య, ఈ ఓ ఆర్ డి శ్రీనివాసరావు, ఎస్ఐ రవిబాబు, మన్యం శ్రీనివాసరావు, అనుముల వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో శ్రీనివాస్ నాయక్




**నమస్తే హైదరాబాద్ :** పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గ బెల్లంకొండ మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలను మండల ఎంపీడీవో శ్రీనివాస్ నాయక్




గురువారం సందర్శించారు ఈ సందర్భంగా స్కూల్ పరిసరాలను, మధ్యాహ్న భోజనం పథకం యొక్క పనితీరును పరిశీలించారు ఉపాధ్యాయులు విద్యార్థులను క్రమశిక్షణతో మెలిగేలా చూడాలని తెలిపారు ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని అన్నారు ఆయన వెంట ఈఓఆర్డి, గిరి రెడ్డి తదితర సిబ్బంది పాల్గొన్నారు

# వెంకటేశ్వర స్వామి గుడి అభివృద్ధికి చారిత్రాత్మక అడుగులు



**నమస్తే హైదరాబాద్ :** ప్రతినిధి,కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి గుడి అభివృద్ధికి చారిత్రాత్మక అడుగులను వేస్తున్నట్లు ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో ఆగష్టు 10వ తేదీన చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబందించిన శంకుస్థాపనల పనులను గురువారం ఆయన పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తుల కోరికలను నెరవేర్చే పుణ్యక్షేత్రమైన బిల కూట క్షేత్రం చుట్టూ అవసరమైన మౌలిక సదుపాయాలు అందించేందుకు కోట్ల రూపాయల విలువైన పథకాలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రూ. 1.6 కోట్లు దేవస్థానం నిధులతో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి 10వ తేదీ ఉదయం 10 గంటలకు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి చేతుల మీదగా శంకుస్థాపన జరగనుందని తెలిపారు. గతంలో ఆగిపోయిన కోనేరును పూర్తిచేయడానికి వేమిరెడ్డి దంపతులు ప్రభాకర్ రెడ్డి ప్రశాంతి రెడ్డి ఇద్దరూ రూ. 2 కోట్లు విరాళంగా ప్రకటించి, కోనేరును పునర్నిర్మించేందుకు ముందుకొచ్చారన్నారు. దీని శంకుస్థాపన అదే తేదీన జరగనుందని తెలిపారు. విఐపీలు, అధికారులు, భక్తులకు వసతుల కోసం రూ. 2 కోట్ల నిధులతో గెస్ట్ హౌస్ నిర్మాణానికి ఎండోమెంట్ మంత్రి రామనారాయణ రెడ్డి మద్దతుతో నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే శంకుస్థాపన జరుగుతుందని

**- విపిఆర్, ప్రశాంతి రెడ్డి చేతుల మీదుగా 10వ తేదీన పలు శంకుస్థాపనలు**

**- అభివృద్ధి కార్యక్రమాలకు దాతలు ముందుకు రావాలి..**

**- ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి**

తెలిపారు. రూ. 2.65 కోట్ల వ్యయంతో దక్షిణ గాలిగోపురం నిర్మాణానికి టెండర్లు పిలవబడినాయని. దేవాదాయ శాఖలో ప్రశాంతి రెడ్డి బోర్డు మెంబర్‌గా ఉండటంతో నిధుల పునర్మంజూరుతో ఈ ప్రాజెక్ట్ మళ్లీ ఊపందుకుందన్నారు. అమెరికాలో నివసిస్తున్న బచ్చు కృష్ణకుమార్ దంపతులు రూ. 2 కోట్లు పడమట గాలిగోపుర నిర్మాణానికి విరాళంగా ఇవ్వనున్నారని, శంకుస్థాపన కార్యక్రమాన్ని ఫిబ్రవరిలో, వారి చేతుల మీదగా నిర్వహించనున్నామని తెలిపారు. కావలి కి చెందిన రమేష్ రెడ్డి స్వంతంగా నిధులు వెచ్చించి, భక్తుల కోసం బాత్‌రూమ్‌లు, కళ్యాణకట్ట నిర్మించేందుకు ముందుకొచ్చారని, త్వరలో ప్రారంభం కానుందని తెలిపారు. వెంకటేశ్వర స్వామి కళ్యాణాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు, రూ. 1.5 కోట్లతో 6,000 మంది కూర్చునే సామర్థ్యంతో కళ్యాణ వేదిక నిర్మించనున్నామని, 36,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇది ఉ ండబోతోందని, దాతలను ఈ కార్యక్రమానికి ఆకర్షించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ దేవతా కార్యాలలో ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా భాగస్వామ్యం కావాలని, స్వామివారి అనుగ్రహంతో మన గ్రామం, మండలం, నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఆయన పిలుపునిచ్చారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలన్నీ శ్రద్ధ, విశ్వాసం, దాతల సహకారం, అధికారుల ప్రోత్సాహం ద్వారా ముందుకు సాగుతుండగా, భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి సేవలో పాల్గొనాలని కోరారు. ఇది కేవలం ఆలయ నిర్మాణం మాత్రమే కాదని, దేవుని ఆశీస్సులతో సమాజాన్ని అభివృద్ధి చేసే యజ్ఞం అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో అరవ రాధాకృష్ణ, బోగోలు మండల టీడీపీ అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి లేళ్లపల్లి సుధీర్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ లో చీకటి దుకాణాలు ప్రమాణాలు పాటింపుపై ఒంగోలుమాగుంట శ్రీనివాసులు రెడ్డిప్రశ్న



**నమస్తే హైదరాబాద్ :** ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సరైన ప్రమాణాలు పాటించని చీకటి దుకాణాల గురించి సర్వే, గత 5 సం.లో నిర్వహించిన దాడులు, వాటిని నిర్వహిస్తున్న కంపెనీలు, వసూలు చేసిన జరిమానాలు, నిబంధనలు పాటించని కంపెనీల నిలుపుదల అవగాహన సదస్సుల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజా పంపిణీ రైల్వే శాఖ సహాయక మంత్రి, బి.యల్. వెర్మ సమాదానమిస్తూ %-%2024-25 లో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ వారు మార్కెటులో ఆన్ లైన్ వ్యాపారం త్వరిత వాణిధ్య కంపెనీల ద్వారా అమ్మే వస్తువుల కార్యకలాపాలపై పర్యవేక్షణ చేసి, నాణ్యత నియంత్రణ ఆదేశాలు ననుసరించి 344 నమూనాలు సేకరించి, చెల్లుబాటుకాని 142 నమూనాలను గుర్తించినదని తెలిపారు.2024-25 నుండి దేశంలో నిభందనలు ఉల్లంఘించిన 22 ఆన్ లైన్ మరియు వాణిజ్య కంపెనీలపై దర్యాప్తులు జరిగాయని, అందులో డిల్లీ, హర్యానా, మహారాష్ట్ర , కర్నాటక రాష్ట్రాలలో మూడు చొప్పున, రాజస్తాన్ మరియు తమిళనాడు రాష్ట్రాలలో రెండు చొప్పున గుజరాత్, ఒడిశ, తెలంగాణా, ఉత్తర్ ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ ఉత్తరాఖండ్ రాష్ట్రాలలో ఒకటి చొప్పున ఆన్ లైన్ వాణిజ్య కంపెనీలు వున్నాయని, అందులో 14 అమెజాన్ కంపెనీవి, 7 ఇన్స్టా కార్ట్ కంపెనీవి 1 బ్లిన్ కిట్ కంపెనీది వున్నాయని తెలిపారు. ప్రింట్, సామాజిక ఎలక్ట్రానిక్ మాధ్యమాల ద్వారా ఇన్స్ట్రాగ్రాం పేస్ బుక్ పై ఆన్ లైన్ వ్యాపారానికి అవసరమైన ప్రమాణాల గురించి అవగాహన సదస్సుల నిర్వహించబడుచున్నాయని ఆయన తెలియజేశారు.



# రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం



**నమస్తే హైదరాబాద్ :** , రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో పెండింగ్ లో ఉన్న ఆర్థిక ప్రయోజనాలు, బిల్లులు వాటి పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కందుకూరు తాలూకా అధ్యక్ష కార్యదర్శి , షేక్ రషీద్ , మంచాల శ్రీనివాసరావు , వైస్ ప్రెసిడెంట్లు షేక్ రియాజ్, సిహెచ్ జగదీష్ బాబు , జాయింట్ సెక్రెటరీ సి.హెచ్ చంద్రబోస్ , ఉన్నత పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పుట్టిన గంటలోగా చిన్నారులకు పాలును పట్టించాలి..



**నమస్తే హైదరాబాద్ :** ,మున్సిపాలిటీ పరిధిలోని దూబగుంట 1 అంగన్వాడి సెంటర్ లో "తల్లిపాల వారోత్సవాలు" ఈ ఐ సిడిఎస్‌సూపర్ వైజర్ లక్ష్మీ దేవమ్మ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించినారు. కార్యక్రమానికి వరల్డ్ విజన్ మేనేజర్ కే. యేసయ్య ముఖ్యఅతిథిగా హాజరైనారు, సూపర్ వైజర్ లక్ష్మీదేవమ్మ మాట్లాడుతూ తల్లిపాల ప్రాధాన్యతపై తల్లులందరికీ వివరించి, పుట్టిన గంట లోపల బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం ఎంతో అవసరమని ఆ పాలను 'ముర్రుపాలు' అని పిలుస్తారని చెప్పారు. ఇవి శిశువుకు వ్యాధి నిరోధక టీకాల పనిచేస్తాయని అన్నారు, తల్లిపాలు తాగిన పిల్లలు తెలివిగా, ఆరోగ్యంగా పెరుగుతారని అలాగే తల్లి పాలు ఇవ్వడం వలన తల్లి కూడా దీర్ఘకాలిక వ్యాధులు రాకుండా ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు నల్లపు మాధవి, వై. స్వాతి, ఎం. బేబీ ఝాన్సీ, బి. సునీత, డి. అనూష వరల్డ్ విజన్ సిబ్బంది కే. శ్రీదేవి చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

# ఉపాధి సిబ్బందికు శిక్షణ కార్యక్రమము



**నమస్తే హైదరాబాద్ :** ,క్లస్టర్ పరిధిలోని ఐదు మండలాల ఉపాధి హామీ పథకం సిబ్బంది (ఏపీఓ ఈసి,టిఏ, బి ఎఫ్ టి, ఎఫ్ ఏ లకు) సిఎల్ఆర్సి భవనము లో నూతన మార్గదర్శకాలపై శిక్షణ కార్యక్రమం గురువారం జరిగి%శీ%ది. ఇందులో భాగంగా ఎన్ ఎం ఎం ఎస్ యాప్ ముఖ ఆధారిత హాజరు, ఇ కే వైసీ జియో టాగ్, జియో ఫెన్సింగ్, ముఖాధార సెక్యూర్ అప్లికేషన్ 2.0, బ్లూ ఫ్రాగ్ అప్లికేషన్,అమృత్ సరోవర్ 2.0, తదితర వాటి గురించి సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమ%శీ% లోజిల్లా నుంచి డివిఓ విజయలక్ష్మి, రిసోర్స్ పర్సన్ శ్రీనివాసులు బి.వి.సి కిషోర్ బాబు(జే క్యూ సి) కోర్స్ డైరెక్టర్ జె బాబురావు ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో 5 మండలాల ఏపీవో, ఈసీ టి ఎ, బి ఎఫ్ టి, ఎఫ్ ఎఫ్ ఏ లు , తదితరులు పాల్గొన్నారు.

# ఏవన్ బ్లడ్ డొనేషన్ ఆధ్వర్యంలో మరోసారి రక్తదానం



**నమస్తే హైదరాబాద్ :**రక్తదానం ప్రాణదానంతో సమానం అని ఏ వన్ బ్లడ్ డొనేషన్ అధ్యక్షుడు నజీర్ గారు అన్నారు. ఈరోజు జగయ్య పేట కొడాలి సుబ్బారావు సూపర్ స్పెషలిటీ హాస్పటల్ లో చికిత్స పొందుతున్న జగ్గయ్యపేట మండలం అగురారం గ్రామనికి చెందిన జీ సీతమ్మ గర్భసంచి ఆపరేషన్ నిమిత్తం ఒక ప్యాకెట్ ఓ పాజిటివ్ అవసరం పడగా వారు ఏ వన్ బ్లడ్ డొనేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నజీర్ ను సంప్రదించగా వారు స్పందించి వారి గ్రూపులో సభ్యులైనటువంటి బొలిశెట్టి సుధీర్ కుమార్ కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా సుధీర్ కుమార్ లకు ఫోన్ చేయగా మేమిస్తామని ముందుకు రావడంతో రక్తదానం చేయించినట్లు తెలిపారు. నజీర్ మాట్లాడుతూ ప్రమాదం లో గాయపడిన వారికీ ఆపదలో ఉన్న వారికీ చాలా మందితో రక్తదానం చేఇంచి ప్రాణదాతగా నిలిచామన్నారు. బ్లెడ్ అవసరం ఉన్న వాళ్ళు ఎవరైనా సరే తనకు కు 9989197468 ఫోన్ చేసిన సంప్రదించిన తనవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏ వన్ బ్లెడ్ డొనేషన్ అధ్యక్షులు నజీర్ గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్య హాస్పిటల్ ప్రారంభోత్సవానికి హాజరైన భాష్యం





**నమస్తే హైదరాబాద్ :** జిల్లా అమరావతి మండలం ధరణికోట గ్రామ నాయకులు వట్టికుంట భాను సోదరి వట్టికుంట లక్ష్మీ మౌనిక నూతనంగా ఏర్పాటు చేసిన ఆయుష్య హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఈ సందర్భంగా వారికి మనస్పూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు వారికి శుభాకాంక్షలు ఈ కార్యక్రమంలో మండల నాయకులు మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## నూరు శాతం ఉద్యోగాలను పొందిన ఏకేయూ ఆక్వా కల్చర్ విద్యార్థులు

### హృదయ పూర్వకంగా అభినందించిన వి.సి,రిజిస్ట్రార్ తదితరులు

**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్ర కేసరి యూనివర్సిటీ కొత్తగా ఏర్పడిన విశ్వ విద్యాలయం అయినప్పటికీ 'మట్టిలో మాణిక్యాలకు' నిలయమని మరోసారి నిరూపించు కోవడం జరిగింది. గతంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగానికి చెందిన ఇద్దరు విద్యార్థులు అఖిల భారత స్థాయిలో బంగారు, రజత పతకాలను కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. నేడు ఆక్వా కల్చర్ విభాగానికి చెందిన విద్యార్థులు నూటికి నూరు శాతం క్యాంపస్ సెలక్షన్స్ (ప్రాంగణ ఎంపికలు) ద్వారా ఉద్యోగాలు పొందడం లో సఫలీకృతులయ్యారు. వివరాల్లోకి వెళితే ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం లో 2023 - 25 బ్యాచ్ నందు ఆక్వా కల్చర్ విభాగంలో చేరిన 9 మంది విద్యార్థులకు ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ప్రాంగణంలో గతంలో నెల్లూరు కు చెందిన ఆల్ఫా మెరైన్ కంపెనీ, భీమవరంకు చెందిన రాయల్ మెరైన్ కంపెనీ వంటి రొయ్యల ఉత్పత్తి కంపెనీలు ప్రాంగణ ఎంపికలను నిర్వహించడం జరిగింది. ఈ ఎంపికలో నెల్లూరు లోని ఆల్ఫా మెరైన్ కంపెనీకి సుమారు 3 లక్షల రూపాయల వార్షిక వేతనం(బోర్డింగ్ అండ్ లాడ్జింగ్ కలిపి)తో ప్రసన్న రాణి, తేజస్విని, మహి, పావని, రత్న కుమారి, జాస్మిన్, శివ కుమార్, దేవ వర ప్రసాద్ లు గురువారం ఎంపికయ్యారు.రంజిత్ బాబు అనే విద్యార్థి భీమవరం లోని రాయల్ మెరైన్ కంపెనీ తరుపున ఉద్యోగానికి ఎంపిక కావడం జరిగింది. ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ప్రాంగణం లోని విసి ఛాంబర్ లో జరిగిన కార్యక్రమంలో నూరు శాతం ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు విసి ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు, ఆల్ఫా మెరైన్ కంపెనీ, ఎం.డి. సుధాకర్, హెచ్.ఆర్. హెడ్ హెచ్. సాయి ప్రసాద్ తదితరుల చేతుల మీదుగా ఎంపిక పత్రాలను లాంచనంగా అంద జేశారు.

ప్రాంగణ ఎంపిక ద్వారా ఉద్యోగాలు పొందిన ఆంధ్ర కేసరి యూనివర్సిటీకి చెందిన మొదటి బ్యాచ్ లోని 9 మంది విద్యార్థులను ఆంధ్ర కేసరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్



ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు,ఏ.కే.యూ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్. నిర్మలా మణి, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. సోమ శేఖర, పూర్వపు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. రాజ మోహన్ రావు, ఆక్వా కల్చర్ విభాగం అధ్యాపకులు డాక్టర్ బి. సురేష్, డాక్టర్ అశ్వర్ధ నారాయణ లతో పాటు బోధన,బోధనేతర సిబ్బంది హృదయ పూర్వకంగా అభినందనలు తెలిపారు.

## ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు విజయప్రద శుభారంభం



**నమస్తే హైదరాబాద్ :** విద్యారంభం అనేది ప్రతి విద్యార్థి జీవితంలో ప్రత్యేక ఘట్టం. ఆ ఘట్టాన్ని మరింత పవిత్రంగా మలిచేందుకు ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీలో బుధవారం ఉదయం ఫస్ట్ ఇయర్ విద్యార్థుల శుభారంభ పూజా కార్యక్రమం గురువారంఘనంగా జరిగింది.

విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులతో కళాశాల ప్రాంగణం ఉత్సాహభరిత వాతావరణాన్ని తలపించింది. పూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో సాగి, నూతన విద్యార్థుల విద్యారంభానికి శుభకాంక్షల వేదికగా నిలిచింది.

కరస్పాండెంట్ డా. కె. విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ %-% "తల్లిదండ్రులు, విద్యార్థులు మా కళాశాలపై ఉంచిన విశ్వాసం మాకు బాధ్యతను గుర్తుచేస్తుంది. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని కృషి చేస్తే, మేము వారిని సాంకేతికంగా, కమ్యూనికేషన్ స్కిల్స్‌తో, ప్రాక్టికల్ నాలెడ్జ్‌తో ఇండస్ట్రీకి తగిన నైపుణ్యాలతో తీర్చిదిద్దుతాం. మా ప్రధాన లక్ష్యం %-% విద్యార్థి భవిష్యత్తును బలంగా నిర్మించడమే" అని స్పష్టం చేశారు.ప్రిన్సిపాల్ డా. చడలవాడ రవి కుమార్ మాట్లాడుతూ %-% "ఇంజినీరింగ్ విద్యార్థి కళాశాలలో అడుగుపెట్టిన మొదటి రోజే మార్గదర్శకంగా ఉండాలి. విద్యతో పాటు విలువలు, ఆత్మవిశ్వాసం, దృష్టి కలిగిన సమగ్ర వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేయాలన్నదే మా ఆశయం. ప్రతి విద్యార్థిని నాయకత్వ గుణాలతో తీర్చిదిద్దే కృషి కొనసాగుతుంది" అని తెలిపారు.వైస్ ప్రిన్సిపాల్ వి. హరి బాబు వ్యాఖ్యానిస్తూ %-% "ఇంజినీరింగ్ అనేది పర్యటన కాదు, ప్రయాణం. ఈ ప్రయాణంలో ప్రతి అడుగు పటిష్టంగా ఉండాలి. మొదటి సంవత్సరం నుంచే బలమైన ఫౌండేషన్ వేయాలి. కాలేజీ అందించే వనరులను సద్వినియోగం చేసుకుంటే విజయం సాధ్యమే" అని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో ఫస్ట్ ఇయర్ హెచ్.ఓ.డి డా. సూరియా షిహాబ్, ఏవో దాసరి కొండలరావు, సీనియర్ అధ్యాపకులు డా. జి. సురేష్, డా. కె. సింగయ్య, డా. శర్మ, డా. జి. ప్రసాద్, డా. శైలేష్ కుమార్, డా. షరీఫ్, డా. ఆశా మాధవి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు హిమ బిందు, సులోచన, మహబూబ్ బాషా, శ్రీనివాసులు, రజాక్, మయిమూనిసా పాల్గొన్నారు.

పూజ అనంతరం అందరికీ ప్రత్యేక భోజన విందు ఏర్పాటు చేయగా, మధ్యాహ్నం నుంచి ఒరియెంటేషన్ సెషన్లు ప్రారంభమయ్యాయి. కొత్త విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పాల్గొని, కాలేజీ జీవితం వైపు తొలి అడుగుల్ని ఉత్సాహభరితంగా వేసారు.

## పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేయాలి..

### ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి





**నమస్తే హైదరాబాద్ :** ఢిల్లీలో రైల్వే శాఖ మంత్రి, అశ్విని వైశ్నవ్ ని ఆయన కార్యాలయంలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి రాష్ట్రానికి చెందిన సహచర పార్లమెంటు సభ్యులతో కలసి రాష్ట్రం ప్రకాశం జిల్లాకు సంబందించి రైల్వే శాఖకు సంబంధించి చాలా కాలంగా అపరిష్కృతంగా వున్న పనులకు సత్వరం పూర్తిచేయవలసినదిగా కోరారు. ఆయన సానుకూలంగా స్పందించి ?వాటి పూర్తికి తప్పక కృషిచేస్తానని తెలియజేశారు.

## 75 తాళ్లూరు పాఠశాలలో పాఠశాల ఫౌండర్స్ కు ఘన నివాళులు

**నమస్తే హైదరాబాద్ :** పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం 75త్యాళ్ళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పాఠశాల వ్యవస్థాపక అభివృద్ధి ప్రదాతలు,భూదాతలు శ్రీ గుత్తికొండ తిరుపతిరెడ్డి,శ్రీ కొల్లి చిన పిచ్చిరెడ్డి,శ్రీ వంకా జగన్నాథ రావు లను స్మరించుకుంటూ "ఫౌండర్స్ డే"ను ఘనంగా నిర్వహించారు.భూదానం చేసి,పాఠశాలలో భవనాలను నిర్మించిన మహోన్నతమైన వ్యక్తులు అని,గ్రామంలో అనేక ప్రజాపయోగ పనులును చేసారని వారి ఘనతను

పలువురు వక్తలు కొనియాడారు. అంతకు ముందు వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి గారి కుమారుడు గురవా రెడ్డి విద్యార్థులకు శుభదిన్ భోజనం ఏర్పాటు చేశారు.ఈ దాతలు ముగ్గురు ఆగస్టు మాసంలోనే మరణించడం యాదృచికం.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డాక్టర్ ఎ.శ్రీనివాసరెడ్డి,పీసీ చైర్ పర్సన్ బి.చంద్ర కుమారి,మాజీ చైర్మన్ జీ.శ్రీనివాస రెడ్డి, జె.రామిరెడ్డి,కె. పిచ్చిరెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.









## సోమవరం జడ్పీహెచ్ఎస్ లో పూర్వ విద్యార్థుల శ్రమదాన కార్యక్రమం



**నమస్తే హైదరాబాద్ :** నేరేడుచర్ల మండలం జడ్పీహెచ్ఎస్ సోమవరం లో పూర్వ విద్యార్థులు గ్రామపంచాయతీ సిబ్బంది సమక్షంలో పిచ్చి మొక్కలు, ఆటస్థలం పారిశుద్ధ కార్యక్రమం నిర్వహించడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ సీనియర్ నాయకులు షేక్ రహీముద్దీన్ ఆదేశానుసారం పాఠశాల పరిసరాలు వర్షాకాలంలో పరిశుభ్రంగా ఉండాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలనే సంకల్పంతో పూర్వ విద్యార్థులు దోరేపల్లి రవి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో పాఠశాల పరిసరాలు శుభ్రం చేయడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూర మంజుల ఉపాధ్యాయ బృందం సైదయ్య, కొడతల వినోద్ కుమార్, సిహెచ్ శ్రీను, హరీష్ నాయక్, అశోక్, సైదమ్మ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ కార్యాలయంలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు

**నమస్తే హైదరాబాద్ ;** నల్లగొండ జిల్లా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో వరకల శ్రీనివాస్ అధ్యక్షతన జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి జాతీయ చేనేత దినోత్సవాన్ని ఉద్దేశించి వారు ఇలా అన్నారు

ఆగస్టు7 భారత స్వాతంత్ర్యో ద్యమంలో ప్రధాన భూమిక పోషించి, స్వాతంత్ర్య సముపార్జనకు ఒక సాధనంగా నిలిచింది పద్మశాలీనుద్దేశించి వారు మాట్లాడుతూ గాంధీ జీ సైతం రాట్నంపై నూలు వడికేందుకు అత్యంత ప్రాధాన్యతనిచ్చారని అంతటి ప్రాధాన్యత కలిగిన చేనేత రంగానికి ప్రత్యేకంగా ఒకరోజు ఉండాలన్న ఉద్దేశంతో భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ గారు జాతీయ చేనేత దినోత్సవాన్ని ఏర్పాటు చేశారన్నారు. 2017 ఆగస్టు 7న చెన్నైలో జరిగిన కార్యక్రమంలో ప్రస్తుత భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మొదటి చేనేత దినోత్సవాన్ని ప్రా రంభించారని, ఈ సందర్భంగా జాతీయ భారత చేనేత లోగోను ఆవిష్కరించి, ఆగస్టు ఏడో తేదీని జాతీయ చేనేత దినోత్సవంగా ప్రకటించి నిర్వహి స్తున్నట్లు చెప్పారు. అనంతరం చేనేత ప్రతిజ్ఞను చేసి అర్హులైన ప్రతి చేనేత కళాకారులకి చుట్టు పండు పథకం కింద అందరికీ అందించాలని జిఓ టాక్ లేని వారికి వెంటనే ఇప్పించాలని కోరడం జరిగింది అలాగే గుంట మగ్గం చీరలు తయారు చేసే వారందరూ ఎంతో ఇబ్బంది గురవుతున్నారని వారికి వెంటనే స్టాండ్ మొగ్గలు ఇప్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వీరులు చంద్రశేఖర్ ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు కోమటి



వీరేశం జిల్లా జనరల్ సెక్రెటరీ పోతేపాక లింగస్వామి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్ నల్లగొండ పట్టణ టూ టౌన్ అధ్యక్షులు మిర్యాల వెంకటేశం నల్లగొండ జిల్లా ఓబీసీ మోర్చా జనరల్ సెక్రెటరీ తీరందాస్ కనకయ్య తదితరులు పాల్గొన్నారు

# సినిమా



## 12 సినిమాలు చేస్తే అన్ని బ్లాక్ బస్టర్ హిట్లే..

సినీరంగంలో దర్శకులు అంటే హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా వరుస సినిమాలను రూపొందిస్తుంటారు. చాలా మంది డైరెక్టర్స్ అటు హిట్లతోపాటు ఇటు ఫ్లాపులను సైతం ఖాతాలో వేసుకున్నారు. కానీ భారతీయ సినిమా ప్రపంచంలో ఓ డైరెక్టర్ మాత్రం ఇప్పటివరకు ఒక్క ఫ్లాప్ మూవీ కూడా రూపొందించలేదు. అతడి సినిమా డైరెక్షన్, మేకింగ్ అంటే జనాలకు విపరీతమైన ఆసక్తి. ఆయన సినిమాలు వస్తున్నాయంటే జనాలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు. ప్రత్యేకమైన కథ చెప్పడం, గొప్ప విజువల్స్.. ఆకర్షణీయమైన కథనాలతో కలిపి, దేశవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకర్షిస్తుంటారు. పైన ఫోటోలో కనిపిస్తున్న చిన్నారి కృష్ణుడు ఎవరో గుర్తుపట్టారా.. ? ఆయన మరెవరో కాదండి.. ఎస్.ఎస్. రాజమౌళి. 2001లో జూనియర్ ఎన్టీఆర్ నటించిన స్టూడెంట్ నంబర్ 1 సినిమాతో దర్శకుడిగా తన సినీ ప్రయాణాన్ని స్టార్ట్ చేశారు.తెలుగులో సింహాద్రి, సై, ఛత్రపతి వంటి బ్లాక్ బస్టర్ హిట్ చిత్రాలతో ఇండస్ట్రీలో తనదైన ముద్రవేశారు. ఇక రవితేజ నటించిన విక్రమార్కుడు సినిమా.. యమదొంగ సినిమాలో జూనియర్ ఎన్టీఆర్ ను పౌరాణిక ఫాంటసీలో తిరిగి తీసుకువచ్చారు. మగధీర, మర్యాద రామన్న, ఈగ సినిమాలు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకున్నాయి. ఇక ప్రభాస్, రానా, అనుష్క, తమన్నా కలిసి నటించిన బాహుబలి సినిమాతో పాన్ ఇండియా లెవల్లో తెలుగు సినిమా ఖ్యాతిని తెలియజేశాడు. బాహుబలి సినిమాలు ప్రపంచవ్యాప్తంగా రికార్డ్స్ క్రియేట్ చేశాయి. ఈ సినిమాతో ప్రపంచం దృష్టి తెలుగు సినిమా వైపు మళ్లింది.ఇక ఇటీవల ఆర్ఆర్ఆర్ సినిమాతో తెలుగు సినిమాను ఆస్కార్ వేదిక ఎక్కించారు. రామ్ చరణ్, ఎన్టీఆర్ కలిసి నటించిన ఈ సినిమా వరల్డ్ వైడ్ భారీ వసూల్లు రాబట్టింది. ఈ చిత్రంలోని నాటు నాటు సాంగ్ ఉత్తమ ఒరిజినల్ సాంగ్‌గా ఆస్కార్‌తో సహా అంతర్జాతీయ ప్రశంసలను అందుకుంది. గత 24 ఏళ్లలో దాదాపు 12 సినిమాలు నిర్మించగా.. ఇప్పటివరకు ఒక్క సినిమా ఫ్లాప్ కాలేదు. అన్ని చిత్రాలలో మొత్తం బాక్సాఫీస్ కలెక్షన్ ప్రపంచవ్యాప్తంగా రూ. 4,200 కోట్లు దాటింది. ప్రస్తుతం మహేష్ బాబు ప్రధాన పాత్రలో %యూవీదీ%29 చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇప్పుడు ఒక్కో సినిమాకు రూ.200 కోట్లు తీసుకుంటున్నారట.




## దానిమ్మ రోజూ తింటే ఏమవుతుంది..? ఆరోగ్యానికి మంచిదా..? హానికరమా..?

దానిమ్మ పండు రుచికరమైనది మాత్రమే కాదు.. ఆరోగ్యానికి కూడా ఒక నిధి లాంటిది. దానిమ్మతో ఎన్నో అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చు. దానిమ్మలో ఉండే యాంటీఆక్సిడెంట్లు గుండె ఆరోగ్యానికి ఒక వరం లాంటివి. అవి ధమనులలో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. ఇది రక్తపోటును నియంత్రణలో ఉంచుతుంది. దానిమ్మను క్రమం తప్పకుండా తినడం వల్ల గుండెపోటు, స్ట్రోక్ వంటి గుండె జబ్బుల ప్రమాదం చాలా వరకు తగ్గుతుంది.

దానిమ్మలో కనిపించే పాలీఫెనాల్స్ మెదడుకు చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. అవి మెదడు కణాలను దెబ్బతినకుండా కాపాడతాయి. జ్ఞాపకశక్తిని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ముఖ్యంగా వయసు పెరుగుతున్న వారికి, దానిమ్మ వినియోగం అల్జీమర్స్ వంటి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అనేక అధ్యయనాలు దానిమ్మలో క్యాన్సర్ నిరోధక లక్షణాలు ఉన్నాయని తెలిపాయి. దానిమ్మలో ఉండే కొన్ని ఎంజైమ్‌లు క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడంలో సహాయపడతాయి. ముఖ్యంగా ప్రోస్టేట్, రొమ్ము క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో దానిమ్మ చాలా ప్రభావవంతంగా పరిగణించబడుతుంది.

దానిమ్మ ఫైబర్ యొక్క అద్భుతమైన మూలం. ఫైబర్ సులభంగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. ఇది మలబద్ధకం వంటి సమస్యలను దూరంగా ఉంచుతుంది. కడుపును ఆరోగ్యంగా ఉంచుతుంది. మీకు ఏవైనా జీర్ణ సమస్యలు ఉంటే, దానిమ్మ తినడం మీకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. దానిమ్మ ఐరన్‌కు మంచి మూలం. రక్తహీనత ఉన్నవారికి.. అంటే రక్త లోపం ఉన్నవారికి దానిమ్మ చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచడంలో సహాయపడుతుంది. బలహీనత, అలసటను తొలగిస్తుంది.దానిమ్మలో విటమిన్-సి, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి రక్షిస్తాయి. దానిమ్మను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మీ చర్మం యవ్వనంగా, ప్రకాశవంతంగా ఉంటుంది. ఇది ముడతలు, వృద్ధాప్య సంకేతాలను కూడా తగ్గిస్తుంది.



మంచి ఆరోగ్య సంరక్షణ మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. మంచి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి.. తగిన చర్యలు తీసుకోవాలి. ఇది అనేక తీవ్రమైన ఆరోగ్య సమస్యల నుండి కూడా మిమ్మల్ని కాపాడుతుంది.

## ఈ సూపర్‌ఫుడ్స్‌తో కలకాలం మీ గుండె పదిలం.



వేగవంతమైన జీవితం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, కూర్చొని నిరంతరం పని చేసే అలవాటు వల్ల గుండె జబ్బులు వేగంగా పెరిగాయి. గతంలో, ఈ సమస్యలు వృద్ధులలో మాత్రమే కనిపించేవి, కానీ ఇప్పుడు యువత కూడా గుండె జబ్బుల బాధితులుగా మారుతున్నారు. జంక్ ఫుడ్, ప్రాసెస్ చేసిన మాంసం, అధిక ఉప్పు, చక్కెర వినియోగం, ధూమపానం, మద్యం వంటివి గుండెపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయి. దీనితో పాటు.. ఒత్తిడి, నిద్ర లేకపోవడం కూడా గుండెను బలహీనపరుస్తాయి. ఈ రోజుల్లో చాలా మంది ప్రజలు శారీరక శ్రమకు దూరంగా ఉండి రోజంతా ఒకే చోట కూర్చోవడం లాంటి పరిస్థితులు ఉన్నాయి.. అయితే.. ఈ జీవనశైలి క్రమంగా కొలెస్ట్రాల్, రక్తపోటు, రక్తంలో చక్కెరను పెంచుతుంది. ఇది తరువాత గుండె జబ్బులకు ప్రధాన కారణం అవుతుంది. అందువల్ల, జీవనశైలిని మార్చడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం ద్వారా ఈ వ్యాధులను నివారించవచ్చు.గుండె శరీరంలోని అతి ముఖ్యమైన అవయవం.. ఇది శరీరం అంతటా రక్త ప్రసరణను అందిస్తుంది. గుండె బలహీనంగా లేదా అనారోగ్యంగా ఉన్నప్పుడు, అది శరీరంలోని ప్రతి భాగాన్ని ప్రభావితం చేస్తుంది. అలసట, శ్వాస ఆడకపోవడం, ఛాతీ నొప్పి, తలతిరగడం వంటి సమస్యలు మొదట గుండె సమస్యల కారణంగా కనిపిస్తాయి. గుండె రక్తాన్ని సరిగ్గా పంప్ చేయనప్పుడు, మెదడు, మూత్రపిండాలు, ఊపిరితిత్తులు వంటి అవయవాలు కూడా ప్రభావితమవుతాయి. రక్త ప్రవాహం తగ్గడం వల్ల, ఆక్సిజన్, పోషకాలు అవయవాలకు చేరవు.. ఇది వాటి పనితీరును ప్రభావితం చేస్తుంది. కొన్ని సందర్భాల్లో, గుండె ఆగిపోవడం, స్ట్రోక్ లేదా ఆకస్మిక గుండెపోటు వంటి తీవ్రమైన పరిస్థితులు కూడా సంభవించవచ్చు. అందుకే గుండెను సకాలంలో ఆరోగ్యంగా ఉంచడానికి చర్యలు తీసుకోవడం, ఆహారంలో మార్పులు చేయడం చాలా ముఖ్యం..

ఈ సూపర్ ఫుడ్స్ ని మీ డైట్ లో చేర్చుకోండి..

ఢిల్లీలోని రాజీవ్ గాంధీ హాస్పిటల్‌లోని కార్డియాలజీ విభాగానికి చెందిన డాక్టర్ అజిత్ జైన్ మీ ఆహారంలో చేర్చుకోవాల్సిన కొన్ని ఆహారాల గురించి చెప్పారు. అవేంటో ఈ కింద తెలుసుకోండి..గుండె జబ్బులను నివారించడానికి ఆహారం అత్యంత ప్రయోజనకరమైన మార్గం. సరైన ఆహారం గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా, గుండెలో అడ్డంకులు వంటి సమస్యలను కూడా తగ్గిస్తుంది.

పండ్లు - కూరగాయలు:

అన్ని రకాల సీజనల్ పండ్లు - ఆకు కూరలలో యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె సిరలను శుభ్రపరచడంలో సహాయపడతాయి.

ఓట్స్ - తృణధాన్యాలు:

వాటిలో ఎక్కువ ఫైబర్ ఉంటుంది.. ఇది చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. రక్తపోటును అదుపులో ఉంచుతుంది.

బాదం - వాల్‌నట్స్:

బాదం, వాల్‌నట్‌లలో ఆరోగ్యకరమైన కొవ్వులు, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు ఉంటాయి.. ఇవి గుండెకు మంచి పోషణనిస్తాయి.

అవిసె గింజలు:

అవిసె గింజల్లో లిగ్నన్స్ - ఒమేగా-3 పుష్కలంగా ఉంటాయి.. ఇవి గుండె సిరల వాపును తగ్గిస్తాయి.

టమోటాలు - బెర్రీలు:

టమోటాలు, బెర్రీలలో గుండెకు మేలు చేసే ఫైటోన్యూట్రియెంట్లు, లైకోపీన్ వంటి మూలకాలతో సమృద్ధిగా ఉంటాయి.

సోయా-టోఫు:

మాంసాన్ని సోయా, టోఫు వంటి తక్కువ కొవ్వు పదార్థాలతో భర్తీ చేయండి.. ఇవి కొలెస్ట్రాల్‌ను పెంచవు.

ఆలివ్ నూనె:

ఆలివ్ నూనెలో మోనో-శాచురేటెడ్ కొవ్వు ఉంటుంది. ఇది గుండె నాళాలను సరళంగా, శుభ్రంగా ఉంచడంలో సహాయపడుతుంది.

ఇవి కూడా అవసరం..

ఒత్తిడిని నివారించడానికి, ధ్యానం లేదా యోగా చేయండి.

పతిరోజూ కనీసం 30 నిమిషాలు నడవండి లేదా కార్డియో వ్యాయామం చేయండి.

ధూమపానం - మద్యం నుండి పూర్తిగా దూరం ఉండండి..

ప్రతిరోజూ 7 నుంచి 8 గంటలు మంచిగా నిద్ర పొందండి.

మీ బరువును అదుపులో ఉంచుకోవడానికి ప్రయత్నించండి.

మీ రక్తపోటు, చక్కెర - కొలెస్ట్రాల్‌ను ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకుంటూ ఉండండి.

## గ్రౌండ్ లోనైనా, పాలిటిక్స్?లోనైనా గంభీర్ కు ఎదురే లేదు

టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఇప్పుడు అందరి దృష్టినీ ఆకర్షిస్తున్నారు. 2024లో టీమిండియా హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన గంభీర్, ప్రపంచ నంబర్ 1 జట్టుకు కోచ్‌గా ఉండటం వల్ల భారీగానే జీతం తీసుకుంటున్నారు. కేవలం బీసీసీఐ నుంచి మాత్రమే కాకుండా, ఇంకా చాలా మార్గాల ద్వారా కూడా గంభీర్ భారీగా సంపాదిస్తున్నారు. బ్రాండ్ ఎండార్స్‌మెంట్‌లు, వ్యాపారాలు, పెట్టుబడుల ద్వారా ఆయన ఆదాయం గణనీయంగా పెరిగింది. మరి, గౌతమ్ గంభీర్ మొత్తం ఆస్తుల విలువ ఎంత? బీసీసీఐ నుంచి ఎంత జీతం తీసుకుంటున్నారు? ఆయన సంపాదన మార్గాలు ఏంటో ఈ వార్తలో తెలుసుకుందాం.మీడియా నివేదికల ప్రకారం.. టీమిండియా హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ సంవత్సరానికి దాదాపు రూ.14 కోట్లు జీతంగా తీసుకుంటున్నారు. దీనితో పాటు, విదేశీ పర్యటనలకు వెళ్లినప్పుడు రోజువారీ భత్యంగా రూ.21,000 కూడా లభిస్తుంది. ఇంతకుముందు ఐపీఎల్ జట్టు కోల్‌కతా నైట్ రైడర్స్ మెంటార్‌గా ఉన్నప్పుడు ఆయన జీతం సంవత్సరానికి రూ.25 కోట్లు. టీమిండియా కోచ్‌గా జీతం తక్కువైనా, ఆయన గౌరవం పెరిగిందని క్రికెట్ అభిమానులు అభిప్రాయపడుతున్నారు. దైనిక్ జాగరణ్ నివేదికల ప్రకారం, గౌతమ్ గంభీర్ మొత్తం ఆస్తుల విలువ సుమారు రూ.265 కోట్లు. బీసీసీఐ ద్వారా సంవత్సరానికి రూ.14 కోట్లు జీతం వస్తుంది. రెడ్‌క్లిఫ్ ల్యాబ్స్, క్రిక్‌ప్లే, , రీబాక్ వంటి ప్రముఖ బ్రాండ్లకు ఆయన ప్రచారకర్తగా వ్యవహరిస్తున్నారు. వివిధ వ్యాపారాలలో, రెస్టారెంట్లలో కూడా గంభీర్ పెట్టుబడులు పెట్టారు. 2019-2024 వరకు లోక్‌సభ ఎంపీగా ఉన్నప్పుడు కూడా ఆయనకు జీతం లభించేది. ప్రస్తుతం ఆయన రాజకీయాలకు దూరంగా ఉన్నారు.రియల్ ఎస్టేట్‌లో కూడా గంభీర్ భారీగా పెట్టుబడులు పెట్టారు. ఢిల్లీలోని రాజేంద్ర నగర్‌లో ఆయనకు ఒక లగ్జరీ బంగ్లా ఉంది, దీని విలువ దాదాపు రూ.20 కోట్లు. దీంతో పాటు, మల్కపూర్ గ్రామంలో రూ.కోటి విలువైన ప్లాట్, నోయిడాలోని జేపీ విష్ టౌన్‌లో రూ.4 కోట్లు విలువ చేసే మరొక ప్లాట్ కూడా ఆయనకు ఉన్నాయి. గంభీర్ కార్ల కలెక్షన్‌లో కూడా పలు లగ్జరీ కార్లు ఉన్నాయి. 530%ణ% ధర దాదాపు రూ.74 లక్షల నుంచి మొదలవుతుంది. ధర రూ.68-74 లక్షల మధ్య ఉంటుంది. వీటితో పాటు మహీంద్రా బొలేరో స్టింగ్గర్, మారుతి సుజుకి %ూశ%4, టయోటా కరోలా వంటి కార్లు కూడా ఆయన వద్ద ఉన్నాయి.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..